





# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 43 | వెల : 4 | ఆదివారం 26 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# లక్ష్యం దిశగా దేశం పయనం

## జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

### ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు

**న్యూఢిల్లీ,జనవరి25:** ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు.ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ



అర్ధరాత్రి మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం.

# నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

## గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక

### పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జనవరి25:** గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హుల కు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలా నికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో మరో మలుపు

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్




**హైదరాబాద్,జనవరి25:** ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడించారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్ నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు.

### అదనపు న్యాయమూర్తులుగా నలుగురు

# జడ్జిలు ప్రమాణస్వీకారం




**హైదరాబాద్,జనవరి25:** తెలంగాణ హైకో ర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అద నపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నం దికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరు మల దేవి,జస్టిస్ బి.ఆర్. మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమా ణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నం దికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకో ర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజి స్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

# భారత గణతంత్ర దినోత్సవ వేళ

## పద్మపురస్కారాలు ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ,జనవరి25:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ




రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.పద్మ అవార్డులు వచ్చింది వీరికే..జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువుషేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్ భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్తపి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడుఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయంబేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడుహరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్తవిలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడువెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడునిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్తజోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడుసురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్‌పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడులిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్య సమరయోధురాలు

# పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు



**హైదరాబాద్,జనవరి25:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిర మ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్స వంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదిత రులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లా డుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందిం చాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు.

# కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

### నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు



**హైదరాబాద్,జనవరి25:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరా బాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు.

# రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

## ఎంతమంది మరణించినా ఇంత నిర్లక్ష్యమా

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,జనవరి25:** రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం ఉదయం ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన మామిళ్ల నర్సయ్య పొలంలో ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. రైతు మామిళ్ళ నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు. అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# సనాతన ధర్మం ఓ మహావట వృక్షం

## యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్




**ప్రయాగ్‌రాజ్,జనవరి25:** సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదలతో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. 'సనాతన్' అనేది ఒక పెద్ద వటవృక్షమని, చిన్నచిన్న పొదలతో దానితో పొల్చరాదని సూచించారు.మహాకుంభమేళాలో అతిపెద్ద సంత్ సమ్మేళన్ నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని యోగి ఆదిత్యనాథ్ అభినందించారు. 'మహాకుంభ్ నగర్‌లో భారతదేశ సనాతన సంప్రదాయాన్ని యావత్ ప్రపంచం వీక్షించింది. ఇంతపెద్ద ఈవెంట్‌ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వీహెచ్‌కి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అయోధ్యలో రాముల వారి ప్రతిష్ట కోసం 500 ఏళ్ల వేచిచూశాం. ఎట్టకేలకు అయోధ్యకు రాముడు తిరిగివచ్చిన విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాలి' అని అన్నారు. విశ్వసనీయత, అధునికత మేళవించిన మహాకుంభ్‌ను ఇప్పుడు మనమంతా చూస్తున్నామని ఆదిత్యనాథ్ అన్నారు. ' సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ గత ఏడాది 500 ఏళ్ల నిరీక్షణకు తెరపడి, అయోధ్యలో భవ్యరామాలయ నిర్మాణం జరగడం చూశారు. యావత్ ప్రపంచం వీక్షించింది.

# కమిషన్ ముందుకు ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

## పనుల అవకతవకలపై నిలదీసిన కమిషన్ ఛైర్మన్ ఘోష్



**హైదరాబాద్,జనవరి25:** ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉన్నప్పుడు వాటి గురించి ప్రభుత్వాన్ని అడగాలని.. ముందే జాగ్రత్తలు తీసుకొని ఉంటే నష్టం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీని నిర్మించిన ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు నాగ మల్లికార్జునరావు, శేఖర్ దాస్ ..కాళేశ్వరం కమిషన్ ఎదుట శనివారం విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. పనులకు సంబంధించిన ఒప్పందాలు, అందులోని అంశాలు, పనుల ప్రారంభం, ఆలస్యానికి గల కారణాలు, తలెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై వారిని ప్రశ్నించారు. బ్యారేజీ ప్రతిపాదిత లోకేషన్ మార్చడం, భూమి అప్పగింతలో ఆలస్యం జరగడంతోనే పనుల ప్రారంభానికి కొంత సమయం పట్టిందని ఆఫ్కాన్స్ ప్రతినిధులు వివరించారు. సైట్‌కు వెళ్లేందుకు మార్గం కూడా లేకపోవడంతో ఏడాది పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పనులు చేసేటప్పుడు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని.. కేవలం కాంట్రాక్టు, డబ్బులు వస్తున్నాయి కదా అని మాత్రమే చూసుకుంటే ఎలా అని కమిషన్ ప్రశ్నించింది. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలో ఏడాదికే సమస్యలు ఎందుకు వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. ఈపీసీ ఒప్పందం అయి ఉంటే సర్వే సహా అన్ని అంశాలను తామే చూసుకునేవాళ్లమని ఆఫ్కాన్స్ ప్రతినిధులు చెప్పారు. ప్రొటెక్షన్ వర్క్స్ విషయమై నీటిపారుదలశాఖతో సంప్రదింపులు జరిపినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం బ్యారేజీ తరహా ప్రొటెక్షన్ వర్క్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. సీసీ బ్లాకులు దెబ్బతిన్న తర్వాత కన్‌స్టలెన్సీతో అధ్యయనం చేయించామని.. ఆ సిఫార్సులపై నీటిపారుదల శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. అన్నారం ఆనకట్టకు ఎలాంటి పగుళ్లు రాలేదని, ఒకసారి సీపేజీ సమస్య వస్తే వెంటనే గ్రౌటింగ్ చేసి అరికట్టినట్లు ఆఫ్కాన్స్ ప్రతినిధులు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహిళా కారాగారం లో ఖైదీల హక్కులు అంశంపై అవగాహన కార్యక్రమాం




**వరంగల్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, కార్యదర్శి యం.సాయికుమార్ అధ్యక్షతన నర్సంపేటలోని ప్రత్యేక మహిళా కారాగారం లో ఖైదీల హక్కులు అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "క్షణికావేశంలో తెలిసీ, తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కారాగారంలో తమ తప్పులను గుర్తించి, తిరిగి పునరావృతం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా తమ ప్రవర్తనలో మార్పు రావాలని, శిక్షాకాలం పూర్తయ్యాక సమాజంలో మంచి పేరును తెచ్చుకునేలా మారాలని తెలిపారు. ఖైదీలకు వారి హక్కులను వివరించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఉచిత న్యాయవాదిని తామే సమకూర్చి, న్యాయం జరిగేలా సహకరిస్తామని తెలిపారు. బెయిల్ వచ్చే నేరాల క్రింద అరెస్ట్ అయిన వారు సూరిటీలను సమకూర్చుకొని బెయిల్ పొందవచ్చునని తెలిపారు. విచారణలో ఉన్న ప్రతీ ఖైదీకి తమ కేసులను సత్వరం న్యాయంగా విచారణ చేసి పరిష్కరించాలని కోరే ప్రాథమిక హక్కు ఉంది అని తెలిపారు. ఖైదీలకు సమస్యలను చెప్పుకునే హక్కు, దానికి సరియైన పరిష్కారాన్ని పొందే హక్కు కలవని తెలిపారు. ఎటువంటి సమస్యలకైననూ న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని, అందుకే ప్రతీనెలా ఖైదీల హక్కులకు భంగం కలగకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ని సందర్శింపచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, జైలు సూపరింటెండెంట్ కే.ఎన్.ఎస్. లక్ష్మి శృతి, నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుట్టపాక రవి, ఏజీపీ సంజయ్ కుమార్, జైల్ విజిట్ అడ్వకేట్ టి.సునీత తదితరులు పాల్గొన్నారు.

## హిందూ బందువులూ జాగ్రత్తగా ఉండండి.



**ఉత్తరప్రదేశ్ :** నేను దళితుణ్ణి..నన్ను రామ మందిర్ లోకి రానివ్వడం లేదంటూ వారం క్రితం వీడు అయోధ్యా రామ్ మందిర్ ఎదురు నిలబడి ఒక సెల్ఫీ వీడియో తీసి నెట్ లో వైరల్ చేశాడు..
ఉత్తరప్రదేశ్ పోలీసులు వెంటనే రంగం లోకి దిగి వీడు పనిచేసే చెన్నై లోని బార్బర్ షాప్ లోని వీడి ఓనర్ ద్వారా వీడి స్వంత స్థలం యూపీ లోని రాంపూర్ లోని వీడి ఇంట్లో కనుగొన్నారు..వీడు లొంగకపోతే ఐని గోడలు కూల్చి లోనకు వెళ్ళి అరెస్ట్ చేశారు వీడు ముస్లిం వీడిపేరు ' మహమ్మద్ శాన్ ఏ అలాం '..వీడి ఉద్దేశ్యం హిందువులలో కులాల మధ్య కొట్లతలు పెట్టడం.. ఇది రాహుల్ గధే గాడి వ్యూహాల్లో ఒక భాగం..?? హిందూ బందువులూ జాగ్రత్తగా ఉండండి.

## 15వ జాతీయ ఓటర్ దినోత్సవం






**వరంగల్...** 15వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ ఐఎంఏ హాల్ లో ఓటర్ల అవగాహన సదస్సు.ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, మున్సిపల్ కమిషనర్, జిల్లా రెవెన్యూ అధికారులు, వరంగల్ మండల తహసీల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఏవివి కళాశాల విద్యార్థులు, ఆర్పిలు, కళాకారులు తదితరులు...

## మంత్రి కొండా సురేఖ తన మానవీయ హృదయాన్ని మరోసారి చాటుకున్నారు



**వరంగల్...** మంత్రి కొండా సురేఖ తన మానవీయ హృదయాన్ని మరోసారి చాటు కున్నారు. ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొని హన్మకొండ వస్తున్న క్రమంలో జక్కలొద్ది క్రాస్ రోడ్డు (ఉర్సు గుట్ట) వద్ద యాక్సిడెంట్ జరగడంతో కాన్వాయ్ లోని పోలీసు వాహనంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను ఎంజిఎం హాస్పిటల్ కు పంపించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎంజిఎం సూపరిండెంట్ కు ఫోన్ లో ఆదేశాలు జారీ చేశారు.




## రోడ్డు భద్రతా మాసంలో హెల్మెట్ ధరించి వాహనం నడిపిన మంత్రి కొండా సురేఖ...

**వరంగల్...** రోడ్డు భద్రతా మాసంలో భాగంగా వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ ర్యాలీ లో పాల్గొని, స్వయంగా ద్విచక్రవాహనాన్ని నడిపిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ... ఈ కార్యక్రమంలో భాగం గా మంత్రి సురేఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.

# నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు







**వరంగల్ :** ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో,తొమ్మిది సెల్‌ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1) మణికాల కృష్ణ,57 సంవత్సరాలు, గ్రామం మోరంపల్లి బంజర గ్రామం, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 2) ఎర్రగొల్ల శ్రీనివాస్ 36 సంవత్సరాలు,కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా 3) బిజిని వేముల వెంకటయ్య,57 సంవత్సరాలు, కుర్వపేట, వేల్పనూరు గ్రామం, కర్నూలు జిల్లా,4) దరామ్సోత్ శ్రీను,45 సంవత్సరాలు,నక్రిపేట తండా బుర్గాంపాడ్ మండల్, భద్రాద్రి కొతాగుడెం జిల్లా, 5) తేజావత్ శివ,34 సంవత్సరాలు, నక్రిపేట తండ బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 6) గుగ్లోత్ వీరన్న,26 సంవత్సరాలు, ముకమామిడి గ్రామం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం 7) ఉడుతా మల్లెష్, 26 సంవత్సరాలు, , ,కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా. 8) ఎర్రగొల్ల అజయ్, 25 సంవత్సరాలు, పెద్దపాపయ్యపల్లి గ్రామం, హుజూరాబాద్ మండలం ఇప్పుడు ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం, హనుమకొండ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు. ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే అదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన ద్రమ్ము దోరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవుతున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి అ ద్రమ్ములోని డబ్బు రెండిరతలు ఇస్తానని, అలాగే ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండవ నిందితుడ్కెన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్‌ను అమలు చేసాడు. ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు, నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన ద్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయాల నొట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మద్య అంగీకారం కుదిరింది. కాని తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడ్కెన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినాడు.
నిందితుల ఇద్దరు మద్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్నటి రోజున కేయూసి అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్‌ల్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదు అయ్యాయి.
నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హోంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## రచ్చబండ కాడ రచ్చచేద్దాం బీసీ రాజ్యాధికారం సాధిద్దాం

**-ఆర్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే!**





**25/01/2025:** గీసుకొండ **వరంగల్** రచ్చబండ కాడ రచ్చ చేద్దాం బీసీ రాజ్యాధికారాన్ని సాధిద్దామని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల్లో 42 శాతం వాటాలు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలనిబీసీ ఆజాది ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం ఏడవ రోజు గీసుగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని మచ్చపూర్ లో అసెంబ్లీ టైగర్ స్వర్గీయ మాజీ యం ల్ ఏ మద్దికాయల ఓంకార్ స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటే తర్వాత జరిగే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలను కూడా గెలుస్తామని తద్వారా రాజ్యాధికారం సులభం అవుతుందని తెలిపారు.సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్ధేశ్వర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2 ఆదివారం ఆర్ట్స్ కాలేజీ హనుమకొండ ఆచార్య జయశంకర్ ప్రాంగణంలో ఓరుగల్లు బీసీ మహా గర్జన యుద్ధ భేరి బహిరంగ సభకు బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల పోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ప్రొ, కొంగ వీరాస్వామి,హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం సతీష్, ఆజాది అంబేద్కర్ సంఘం నాయకుడు కొంగర నరహరి,మాదిగ దండోరా రాష్ట్ర నాయకులు కుంటి విజయ్ కుమార్,పెద్దపల్లి తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు గుండవేణ స్వామి, యంసీపీఐ మండల కార్యదర్శి కనకం సంధ్య, జిట్టి రాజు,గుంటుక నవ్య, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## సీఎం చంద్రబాబు అనుభవం తోనే రాష్ట్రం ముందులేళ్ళుతోంది.

**సైతాన్ వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు పడ్డారు.**
**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నంద్యాల:** రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి, ప్రకృతి సంపదను దొసుకెళ్లి ఖాళీ ఖజానాను అప్పగించిన సైతాన్ వైసీపీ జగన్ ను పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకెళ్ళుతుందని సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.



ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కొందరు చిల్లర దొంగల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తే వారికి సహాయం చేసేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు. ప్రజలు ఎంతో ఆశతో, సీఎం చంద్రబాబు పై నమ్మకంతో అధికారం ఇచ్చారని, వారి ఆశలు వొమ్ముచేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి టీడీపీ ప్రజా ప్రతినిధి, నాయకులు పనిచేయాలని బైరెడ్డి కోరారు.సీఎం చంద్రబాబుతో పాటు సీనియర్ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంటి వారందరు, ఎంపీల కృషితో అస్తవ్యస్థమైన రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా తెచ్చి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని, రాష్ట్రం ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం అన్నారు. సమస్యల సుడిగుండం నుంచి రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు రక్షిస్తున్నారని, చంద్రబాబుకు అందరం అండగా ఉందాం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ శబరి, తాను జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారుల ద్వారా దశలవారీగా ప్రజల వినతులకు పరిష్కారం చూపుతామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు

## ఆదివారం నంద్యాలకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాక

**నంద్యాల:** నంద్యాల సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న శ్రీ మహా సుదర్శన యాగ పూర్వక అష్ట నాగ అశ్లోషా బలి పూజ సహిత శ్రీ సుబ్రహ్మణ్య యాగ పూజలలో పాల్గొనేందుకు నేడు ఆదివారం 26-01-2025 ఉదయం 11 గంటలకు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు వస్తున్నారు.

## కళాశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -25(న్యూస్ 9):** మంథని టౌన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంథని గిరిజన బాలికల వెల్ఫేర్ కళాశాలలో బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పై మరియు గణతంత్ర దినోత్సవం ఆవిర్భావం పై అవగాహన విద్యార్థులకు కలిగించడానికి సదస్సు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, అడ్వకేట్ బిజెపి సీనియర్ నాయకులు సత్యనారాయణ, మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండల మారుతి, మంథని పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ప్రేమ్ కళాశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## నూతన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారణ మహోత్సవం



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -25(న్యూస్ 9):** మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో నూతన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారణ మహోత్సవ కార్యక్రమ%శీ% వినూత్న రీతిలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ట్రస్మా అధ్యక్షులు ఏ కేశవ రెడ్డి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అతిథిలను అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిలుగా మంథని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు అశోకన్, పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ జోసెఫ్, ప్రిన్సిపాల్ సిస్టర్ సుని సెబాస్టియన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడగొని వెంకటేష్, పేరెంట్ రిప్రెసెంటేటివ్ కె.కుమారస్వామి విచ్చేసారు.అనంతరం స్కూల్ టీచర్స్, స్టూడెంట్స్, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ పాద స్మారక ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన.. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు




**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -25(న్యూస్ 9):** మంథని నియోజకవర్గం పలిమెల మండల కేంద్రంలోని పలిమెల ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు స్మారకార్థం చక్రవర్తి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొనీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారువైద్య శిబిరాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని శ్రీను బాబు అన్నారు.ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉన్న మా దృష్టికి తీసుకురావాలని,ప్రజల ఆరోగ్యం విషయంలో పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఆరోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలిపారు.వైద్య శిబిరం కి వచ్చిన డాక్టర్లు, చక్రవర్తి హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలనీ అన్నారు.

# ప్రతిఒక్కరు సైబర్ నేరాలు, అర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

## -సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్

**వరంగల్: 25 జనవరి :** వరంగల్ మహానగరం, సమ్మయ్యనగర్ లో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ , యు.బి.ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి, 57వ డివిజన్ కార్పొరేటర్ స్వరూప రాణి హాజం య్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సైబర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ: యువత, విద్యార్థులు, ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారనీ, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకో




లేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగ ఉండాలి. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ,

పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కోఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడు తూ: అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్, సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర ఉమాదేవి, జ్యోతి, సరోజన, కల్పన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్ ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ స్పందన, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి బ్రహ్మాస్త్రం-ప్రపంచ గతిని మార్చే ఆయుధం ఓటు

## -హెచ్ ఎం తేజావత్ జయ

**చెన్నారావుపేట: 25 జనవరి :** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ.ఉదయ్ కుమార్, హంస రామకృష్ణుల ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించి, పలు రకాల పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ: ఓటు అనే రెండక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉందని, ఓటు వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తిస్తుందని, వ్య వస్థ మార్పుకు నాంది పలుకుతుందన్నారు. కానీ ఓటు విలువ చాలా తక్కువ మందికి తెలుసని, భారత ప్రజాస్వామ్య పరిరక్ష ణకోసం 18 ఏళ్లు నిండిన వారంతా విధిగా ఓటు హక్కును పొంది, ఓటు వేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం 25 జనవరి 1950న




ఏర్పడిందని, ఎన్నికల సంఘం ఏర్పడి అరవై సంవత్సరాల సంబరాలను పురస్కరించుకొని 2011 సంవత్సరం నుండి "ఓటరు దినోత్సవం"గా జరుపుకుంటున్నామని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ విద్యార్థులకు వివరించారు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష, ఆర్థిక భేద భావం లేకుండా దేశంలో నివసించే ప్రతి యువతి, యువకుడు ఓటు హక్కు పొందే అవకాశం భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 కల్పిస్తుందన్నారు. 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటు కల్పించడం, ఓటు సవరణ, ఓటు విలువ తెలియచేయడం, ఓటు ప్రాముఖ్యతను చెప్పేలా ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నదని, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఓటు విలువ తెలియజేయాలని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు హంస రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ, ఉదయ్ కుమార్, రామకృష్ణ, రాగి శశిధర్,

కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఎల్. మొగిలి, గజవెల్లి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, స్వప్న, ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి సంక్షేమ పథకాలు అందటమే కాంగ్రెస్ గ్రామ సభ లక్ష్యం

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




**వరంగల్ జిల్లా :ఆత్మకూర్ : జనవరి 25, :** సంఘం మండలం వెంకటాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పంపిణి కార్యక్రమం పై ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి. మాట్లాడుతూ, ప్రజలే పాలకులు ఇది ప్రజా పాలన, ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రావడం జరుగుతుందని, అదేవిధంగా రేషన్ కార్డు లేనివారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలుగా పథకం వర్తిస్తుందని వారు తెలిపారు. ప్రజా పాలనలో, కులగన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని సూచించారు. రైతు బంధు పేరుతో గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసీ ప్రజలకు అప్పు చూపడం జరిగిందని మండిపడ్డారు.

రైతు పండించే పంటకు రైతు భరోసా వర్తిస్తుందని, గుట్టలు షెడ్లు, బీడు భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టు పనుల కోసం కమిషన్ల కోసం చేసిన అవినీతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని, 10 సంవత్సరాలు ఏమి చేయనివారు ఏ ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని అన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

# నీట్ యూజీ రిజిస్ట్రేషన్‌కు అపార్ ఐడీ తప్పనిసరికాదు..

**హైదరాబాద్:** నీట్ యూజీ రిజిస్ట్రేషన్‌కు అపార్ ఐడీ తప్పనిసరికాదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ స్పష్టం చేసింది. విద్యార్థులు తమ వద్ద ఉన్న ఇతర వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గతంలో నీట్ యూజీ మార్గదర్శకాలను విడుదల చేసిన ఎన్‌టీఏ.. దరఖాస్తులో అపార్ ఐడీ ఆధార్ కార్డ్ అవసరం అని పేర్కొంది. నీట్ పరీక్ష ప్రక్రియలో ధ్రువీకరణ, రిజిస్ట్రేషన్ పద్ధతులను సులభతరం చేయడానికి, విశ్వసనీయతను పెంచడానికి ఆధార్, అపార్ ఐడీని ఉపయోగిస్తున్నట్లు తెలిపింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించే ముందు వారి తయారు చేసి, ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని ఏజెన్సీ తెలిపింది. దీనిపై విద్యార్థుల్లో గందరగోళం నెలకొనడంతో పరీక్ష నిర్వహణ సంస్థ తాజాగా స్పష్టత నిచ్చింది.

అపార్ ఐడీ అంటే..అపార్.. ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ. ఇది విద్యార్థుల గుర్తింపు కోసం రూపొందించిన ప్రత్యేక వ్యవస్థ. 'వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడీ' కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దీనిని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఇందులో విద్యార్థుల పూర్తి రికార్డులు నమోదు చేస్తారు.







# ఏఈఆర్వో అవార్డును అందుకున్న విస్సన్నపేట తహసీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి




**విస్సన్నపేట:న్యూస్ -9 (ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల తహసీల్దారుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న లక్ష్మి కళ్యాణి ఉత్తమ అధికారిగా ప్రజలందరి మన్ననలు పొంది అందరి మనసులలో మంచి స్థానం సంపాదించిన వ్యక్తిగా ఓటర్ల నమోదు ప్రక్రియలో ఉత్తమ అవార్డు అందుకున్న మన విస్సన్నపేట తహసీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి కి అవార్డు రావటం గర్వించదగిన విషయంగా ఓటర్ల నమోదు ప్రక్రియలో ఉత్తమ అవార్డు కు ఎంపికైన విస్సన్నపేట కె. లక్ష్మీ కళ్యాణిని ఆంధ్రప్రదేశ్ సీఎస్ విజయానంద్ అభినందించారు 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రం, విజయవాడ నందు జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్) విజయానంద్ చేతుల మీదగా ఉత్తమ సహాయ ఓటురు నమోదు అధికారి(ఏ ఈ ఆర్ వో) అవార్డు ను విస్సన్నపేట తహసీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి అందుకోవటం వారి వృత్తి పట్ల నిబద్ధతకు కొలమానంగా మృదు స్వభావిగా ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరించే ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వారని కొనియాడారు, ఈ సందర్భంగా విషయం తెలిసిన మండల ప్రజలు తహసిల్దార్ కు జేజేలు పలుకుతూ ఆనందోత్సవాలలో పలువురు ఆమెను అభినలు తెలియచేసారు.

# ఘనంగా జాతీయ ఓటర్స్ దినోత్సవం





**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -25(న్యూస్ 9):** మంథని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా - సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశ పౌరుల మైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము' అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, గుండా విజయలక్ష్మి -పాపారావు, కౌన్సిలర్స్ ఆరెపల్లి కుమార్, నక్క నాగేంద్ర - శంకర్, కొట్టె పద్మ - రమేష్, కుర్ర లింగయ్య, చొప్పకట్ల హనుమంతు, వి కె రవి, వేముల లక్ష్మి - సమ్మయ్య, కాయితీ సమ్మయ్య, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 15న జెండా ఎగరేస్తాం! జనవరి 26న ఆవిష్కరిస్తాం! తేడా ఏంటీ?....

**హైదరాబాద్:** ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఆగస్ట్ 15 రోజున జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు, మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశారు. స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు, ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు, జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పుతారు, ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు, ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు.( గమనిక: ఇక్కడ జనవరి 26 నాడు జెండాను అప్పటికే కర్ర/ పోల్ కి పైన కట్టి ఉంచుతాము కనుక ఆగస్ట్ 15 లాగా జెండాను కింది నుండి పైకి లాగము).

దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగురవేస్తారు, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది, స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు, అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు, దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు, అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను ఎగురవేస్తారు (%ఖీశ్రీఋస్త్ర ఎశీఱర్‌ఱఅస్త్ర%), గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు (%ఖీశ్రీఋస్త్ర ఖఅటబతీశ్రీఱఅస్త్ర%). ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి, స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగురవేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాజ్‌పథ్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది, ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు (చదువుకున్న వాళ్లకు కూడా చాలా వరకు తెలియదు), జెండా పండుగపై అవగాహన కల్పించడం మన బాధ్యత, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్దులకు తెలియాలి, తెలియజేయాలి.

# రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు కుదేలు : ఎస్బీఐ తాజా నివేదిక

**హైదరాబాద్:** ఎన్నికల్లో ఓట్ల కోసం రాజకీయ పార్టీలు ఉచితాల పేరుతో వివిధ హామీలు గుప్పిస్తుండటాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తప్పుపట్టింది. ఇలా ఉచిత పథకాలు ప్రకటిస్తూ పోతే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు తీవ్ర నష్టాలను చవిచూస్తాయని పేర్కొంది. ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ తరహా ఉచిత పథకాలు అమలులో ఉన్నాయని, ఇలాంటి ఉచిత పథకాలతో రాష్ట్రాలు ఆర్థికంగా కుదేలవుతాయని ఎస్బీఐ అభిప్రాయపడింది. మహిళా సంక్షేమం పేరుతో వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాల సునామీ ఆయా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తుందని ఎస్‌బీఐ హెచ్చరించింది. ఓట్ల కోసం, ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందే ఉద్దేశంతోనే ఈ తరహా పథకాలను కొన్ని పార్టీలు ప్రకటిస్తున్నాయని తన నివేదికలో పేర్కొంది. ఈ తరహా ఉచిత పథకాల వ్యయం దేశంలోని 8 రాష్ట్రాల్లో దాదాపు రూ.1.5 లక్షల కోట్లను దాటిందని తెలిపింది. ఆయా రాష్ట్రాలు ఆర్జిస్తున్న వార్షిక ఆదాయంలో ఈ పథకాల వ్యయం 3 నుంచి 11 శాతానికి సమానంగా ఉందని పేర్కొంది. ఒడిశా లాంటి రాష్ట్రాలు ఈ తరహా పథకాల వ్యయాలను పూడ్చుకునేందుకు పన్నేతర ఆదాయాలను పెంచుకొని, అప్పులను తగ్గించుకున్నాయని ఎస్బీఐ తెలిపింది. ఈవిధంగా ప్రణాళిక రచించుకోని కొన్ని రాష్ట్రాలు ఆర్థిక సవాళ్లను అధిగమిస్తున్నాయని పేర్కొంది. మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన నగదు బదిలీ పథకాలకు నిధులను కేటాయించగల సామర్థ్యం దేశంలోని కొన్ని రాష్ట్రాలకు ఉందని, అందుకు ఒడిశాను ఉదాహరణగా తీసుకోవచ్చని వెల్లడించింది. ఒడిశాకు పన్నేతర ఆదాయాలు గణనీయంగా వస్తున్నాయని, దాంతో ఆ రాష్ట్రం కొత్తగా అప్పులు చేయడం లేదని నివేదికలో పేర్కొంది. రాష్ట్రాల్లో..కర్ణాటక రాష్ట్రంలో గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి కుటుంబంలో ఒక మహిళకు నెలకు రూ.2,000 అందిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్కూటీపై వెళ్తున్న విద్యార్థినులు.. వారిపై బోల్తాపడిన రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ



**ముంబై:** ఇద్దరు విద్యార్థినులు స్కూటీపై వెళు తున్నారు. వేగంగా వచ్చిన రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ ఒక మలుపు వద్ద అదుపుతప్పింది. అక్కడ ఆగి ఉన్న విద్యార్థినుల స్కూటీపై ఆ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆ ఇద్దరు యువతులు మరణించారు. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం పింప్రి చించ్‌వాడ్‌లోని ప్రైవేట్ కాలేజీలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు స్కూటీపై వెళ్తున్నారు. అయితే హింజావాడి నుంచి మహలుంగేకు వెళ్తున్న రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ వేగంగా దూసుకువచ్చింది. హింజావాడి–మాన్ రోడ్డులోని మలుపులో ఆ వాహనాన్ని గమనించిన విద్యార్థిని స్కూటీని పక్కకు తిప్పేందుకు ప్రయత్నించింది. అయితే మలుపులో అదుపుతప్పిన ఆ లారీ ఆ స్కూటీపై బోల్తాపడింది. ఈ నేపథ్యంలో స్కూటీపై ఉన్న ఆ యువతులు రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ కింద నలిగి అక్కడికక్కడే మరణించారు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

క్రేన్‌ను రప్పించి బోల్తాపడిన కాంక్రీట్ లారీని పైకిలేపారు. దాని కింద నలిగి మరణించిన విద్యార్థినుల మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరోవైపు మృతులను 21 ఏళ్ల ప్రాంజలి యాదవ్, 22 ఏళ్ల ఆశ్లేషా గవాండేగా పోలీసులు గుర్తించారు. వారిద్దరూ ప్రైవేట్ కాలేజీలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీసీఏ) చివరి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# యూజ్డ్ కార్లలోనే మారుతి స్విఫ్ట్‌దే హవా..!




**ఉత్తరప్రదేశ్** :కరోనా మహమ్మారి తర్వాత అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు కొత్త కార్లు కొనుగోలు చేస్తే, ఆ అవకాశం లేని వారు యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నారు. 2024 యూజ్డ్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి స్విఫ్ట్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు, నాన్ మెట్రో నగరాల పరిధిలో అత్యధికంగా 'స్విఫ్ట్ కారుకు డిమాండ్ ఎక్కువగా ఉందని కార్స్24ఎస్ 'గేర్ ఆఫ్ గ్రోత్: 2024 ఇండియన్ యూజ్డ్ కార్ల మార్కెట్ నివేదిక'పేర్కొంది.మారుతి సుజుకి స్విఫ్ట్ తర్వాత హ్యుండాయ్ శాంట్రో , టాటా టియాగో ఎన్ఆర్‌జీ , మారుతి సుజుకి వ్యాగన్–ఆర్ తదితర యూజ్డ్ కార్లకు గిరాకీ బాగానే ఉంది. 2023లో 46 లక్షల యూనిట్లు అమ్ముడైన యూజ్డ్ కార్ల మార్కెట్ 2030కల్లా 10.8 మిలియన్ యూనిట్లకు చేరుతుంది.యూజ్డ్ కార్ల మార్కెట్‌లో 2024లో మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ టాప్‌లో నిలిచాయి. 2023తో పోలిస్తే గతేడాది కార్ల సేల్స్ ఐదు రెట్లు పెరిగాయి. 2023లో మాదిరిగానే 2024లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు గణనీయంగానే అమ్ముడయ్యాయి. గతేడాది మొత్తం యూజ్డ్ కార్ల విక్రయంలో ఎస్‌యూవీల వాటా 16.7 శాతంగా ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు ఫేవరెట్లుగానే ఉన్నాయి. యూజ్డ్ కార్ల విక్రయాల్లో మహారాష్ట్ర 16.4శాతం, ఉత్తరప్రదేశ్ 11.7శాతం, ఢిల్లీ 13.8 శాతం వాటా కలిగి ఉన్నాయి. కొత్త కార్ల విక్రయాలు, యూజ్డ్ కార్ల విక్రయాలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. సగటున కొత్త కార్ల విక్రయాలు 32శాతం వృద్ధి చెందితే, యూజ్డ్ కార్ల సేల్స్ 24 శాతంగా ఉన్నాయి. ధరలు పెరుగుతున్నా, కొనుగోలుదారులు తమ బడ్జెట్‌లోనే యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నా క్వాలిటీతో రాజీ పడటం లేదని ఆ నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి తర్వాత షేర్డ్ ట్రాన్స్‌పోర్ట్‌తో పోలిస్తే సేఫ్టీ, సౌకర్యం కోసం పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్న వారు 12 శాతం మంది ఉంటారని ఆ నివేదిక సారాంశం.

# మహారాష్ట్రలో పెరిగిన ఆర్టీసీ బస్సు ఛార్జీలు.. ఆటో, క్యాబ్ రేట్లు కూడా పెంపు



**ముంబై:** ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి వచ్చిన మహారాష్ట్రలో బస్సులు, ఆటోలు, క్యాబ్ ఛార్జీలను పెంచారు. మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎంఎస్ఆర్టీసీ) నడుపుతున్న బస్సుల ఛార్జీలు 14.95 శాతం మేర పెరి గాయి. హైక్ కమిటీ ప్రతిపాదించిన బస్సు ఛా ర్జీల పెంపును ఆ రాష్ట్ర ఆర్టీసీ శుక్రవారం ఆమో దించింది. దీంతో శనివారం నుంచి కొత్త ఛార్జీ లు అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో పెరిగిన ఛార్జీలపై ఆర్టీసీ బస్సు ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారు.కాగా, ఆటోలు, క్యాబ్స్ బేస్ ఛార్జీలు కూడా రూ.3కు పెంచారు. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఎంఎంఆర్టీఏ) దీనిని ఆమోదించింది. దీంతో ఆటో బేస్ రేట్లు రూ.23 నుంచి రూ.26కు, టాక్సీ బేస్ ఛార్జీలు రూ.28 నుంచి రూ.31కు పెరిగాయి. అలాగే బ్లూ అండ్ సిల్వర్ ఏసీ కూల్ క్యాబ్ ఛార్జీలను కూడా రూ.8కు పెంచారు. దీంతో తొలి 1.5 కిలోమీటర్ల వరకు ప్రస్తుతం రూ.40 ఉండగా కొత్త ఛార్జీ మేరకు పెరిగింది.

# విశాఖలో విషాదం..ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం



**విశాఖ** : విశాఖలో విషాదం చోటు చేసుకుంది. భర్తతో గొడవ కారణంగా ఇద్దరు కూతుళ్లతో కలిసి భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విశాఖలోని చిట్టివలసలో నివాసముంటున్న భార్యభర్తల మధ్య శనివారం గొడవ జరిగింది . తీవ్ర మనస్తాపానికి గురైన భార్య మాధవి తన ఇద్దరు కూతుళ్లకు పురుగుల మందు తాగించి తాను తాగింది. తీవ్ర అస్వస్థతకు గురైన వీరిని ఆసుపత్రికి తరలించగా మాధవి(25), కుమార్తె రితిక్ష(2) మృతి చెందారు. మరో కుమార్తె ఇషిత(5) ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది . స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

# ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు కేంద్రం అవార్డులు




**హైదరాబాద్** :ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు కేంద్రం పతకాలు ప్రకటి ంచింది. రిపబ్లిక్ డే సందర్భంగా పతకాలు కేంద్ర ప్రభు త్వం అవార్డులు అందించనున్నది. హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ అదనపు సీపీ విక్రమ్‌సింగ్, ఎస్పీ మాణిక్యరాజ్‌కు ప్రెసిడెంట్ మెడల్స్‌ను కేం ద్రం ప్రకటించింది. మరో 12 మందికి విశిష్ట సేవా పతకాలు ప్రకటించింది. ఐజీ కార్తికేయ, ఎస్పీలు ముత్యంరెడ్డి, రామ్‌కుమార్, ఫజ్లుర్, డీఎ స్పీలు వెంకటరమణ, వేణుగోపాల్, ఏఎస్ఐలు రణ్‌వీర్‌సింగ్, ఠాకూర్, జోసెఫ్, మొయి నుల్లాఖాన్, సీఐ నిరంజన్‌రెడ్డి, కానిస్టేబుల్ ఎంపిక చేసింది.

# మమతా కులకర్ణికి మహామండలేశ్వర్ హోదా ఎలా ఇస్తారు..? ప్రశ్నలు లేవనెత్తిన హేమాంగి సఖి..!



**ఉత్తరప్రదేశ్** : అలనాటి అందాల తార మమతా కులకర్ణి సన్యాసం తీసుకున్న విషయం తెలిసిందే. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో శుక్రవారం సన్యాస దీక్షను స్వీకరించారు. కాషాయ వస్త్రాలు, నుదుటిపై తిలకం, కాంతి మాల ధరించి మమతా కులకర్ణి కొత్త లుక్‌లో కనిపించారు. మహామండలేశ్వర్‌గా పట్టాభిషేక సమయంలో మమతా కులకర్ణి చాలా ఎమోషనల్‌గా కనిపించారు. ఆమె మహాదేవుడు, మహాకాళి ఆజ్ఞ మేరకు సన్యాసం స్వీకరించినట్లు తెలిపారు. ఇకపై ఆమెను శ్రీమాయి మమతానంద్ గిరిగా పేరును ప్రకటించారు. కిన్నార్ అఖారా (ఆశ్రమం)లో ఆచార్య మహామండలేశ్వర్ లక్ష్మీనారాయణ త్రిపాఠి సమక్షంలో మమతా కులకర్ణి సన్యాసిగా దీక్ష తీసుకున్నారు.అయితే, మమతా కులకర్ణిని మహామండలేశ్వర్‌గా నియమించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కిన్నార్ అఖారాలో మమతను చేరుకోవడంపై ట్రాన్స్‌జెండర్, జగద్గురు కిన్నార్ మహామండలేశ్వర్ హేమాంగి సఖి ప్రశ్నలు లేవనెత్తారు. మమతా కులకర్ణి గత వివాదాలతో పాటు మహామండలేశ్వర్‌గా నియమించడంపై ప్రశ్నలు సంధించారు. మమతా కులకర్ణి పబ్లిసిటీ కోసమే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. ఆమె గతమంతా అందరికీ తెలుసునన్నారు. డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్లి వచ్చారని గుర్తు చేశారు. చాలాకాలం తర్వాత ఆమె భారత్‌కు రావడం.. మహాకుంభ మేళాలో పాల్గొనడం, సన్యాసిగా ఎందుకు మారిందో తెలియాలని.. ఈ విషయంపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని హిమాంగి డిమాండ్ చేశారు. ఆమెకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇచ్చారని.. సనాతన ధర్మానికి ఏం చెప్పాలనుకుంటున్నారని హేమాంగి సఖి ప్రశ్నించారు.మమతా కులకర్ణికి అర్హత లేదని.. ఆమెను ఎందుకు ఆ హోదా ఎందుకు ఇచ్చారని.. ఇది అనైతిక చర్య అంటూ మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. మమతా కులకర్ణి 90వ దశకంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 1991లో నాన్బరల్ తమిళ సినిమాతో సినీరంగ ప్రవేశం చేసింది. ఆ తర్వాత హిందీ, కన్నడ, తెలుగు, బెంగాలీ, మలయాళ సినిమాల్లోనూ నటించింది. ఇదిలా ఉండగా.. 2016లో రూ.2వేలకోట్ల డ్రగ్స్ కేసులో ఇరుక్కుంది. చాలా సంవత్సరాల పాటు గడిచిన కేసులో మమతా కులకర్ణికి గతేడాది ఆగస్టులో బాంబే హైకోర్టు ఊరట కల్పించింది. 2016లో కెన్యాలోని అంతర్జాతీయ డ్రగ్ రింగ్‌లో జరిగిన సమావేశానికి కులకర్ణి తన భాగస్వామి విక్కీ గోస్వామి, ఇతర సహ నిందితులతో కలిసి హాజరయ్యారని ఆరోపణలున్నాయి. ఈ కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. సుదీర్ఘంగా విచారించిన కోర్టు క్లీన్ చీట్ ఇచ్చింది.

# ఆర్థిక మంత్రి జాన్ మథాయి రాజీనామాకు దారి తీసిన కేంద్ర బడ్జెట్ లీక్.. నార్త్ బ్లాక్‌లో బడ్జెట్ ముద్రణ ఎప్పటినుంచంటే..?!



**న్యూఢిల్లీ** :వచ్చే ఆర్థిక సంవత్సరం (2025–26) వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధం అయ్యారు. శుక్రవారం సంప్రదాయం ప్రకారం హల్వా వేడుకలో పాల్గొని ఆర్థికశాఖ అధికారులకు హల్వా పేరుపేరున పంపిణీ చేశారు. హల్వా వేడుకతో నార్త్‌బ్లాక్‌లో గల బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో బడ్జెట్ ముద్రిస్తారు. బడ్జెట్‌ను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే వరకూ బడ్జెట్ తయారీలో నిమగ్నమైన అధికారులు, సిబ్బంది నార్త్‌బ్లాక్‌లోనే ఉంటారు. నార్త్ బ్లాక్‌లో గల ప్రభుత్వ ప్రెస్.. ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్య ఉంటుంది. నార్త్‌బ్లాక్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లోనే అన్ని వేళ్లలో బడ్జెట్ ముద్రణ జరుగలేదు. ఎందుకిలా జరిగిందో తెలుసుకుందామా..?!భారత్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత 1950లో మింట్‌రోడ్‌లోని రాష్ట్రపతి భవన్‌లో ప్రెస్ ఉండేది. అదే ఏడాది రాష్ట్రపతి భవన్ ప్రెస్ నుంచి కేంద్ర బడ్జెట్ లీక్ అయ్యింది. అప్పటి వరకూ కొన్నేండ్లుగా రాష్ట్రపతి భవన్ ప్రెస్‌లోనే బడ్జెట్ ప్రింటయినా రహస్య గోప్యత ఉల్లంఘన జరుగలేదు. 1950లో బడ్జెట్ లీక్ అయిన తర్వాత దేశానికి అత్యంత ముఖ్యమైన బడ్జెట్ పత్రాలు మరింత సురక్షిత ప్రదేశంలో ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ పత్రాలు లీక్ కావడంతో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయి శక్తిమంతుల ప్రయోజనాలు కాపాడుతున్నారని విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. ప్రణాళికా సంఘానికి నిరసనగా జాన్ మథాయి తన పదవికి రాజీనామా చేశారు. 1980లో బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌ను నార్త్ బ్లాక్‌లోని ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్యకు మార్చారు.కేంద్ర బడ్జెట్ తయారీ అత్యంత సురక్షితం, గోప్యంగా సాగేది. ఈ సెక్యూరిటీని మరింత పెంచారు. బడ్జెట్ ప్రింటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి 'లాక్–ఇన్– పీరియడ్' అమల్లోకి వస్తుంది. అంటే ఆర్థికశాఖ అధికారులు, సిబ్బంది నార్త్ బ్లాక్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఉండిపోతారు. వారికి బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండవు. ఫోన్లను కూడా లోపలికి అనుమతించరు. పార్లమెంట్‌కు కేంద్ర బడ్జెట్ బయటకు వస్తారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం మల్లికార్జున క్షేత్రంలో ముమ్మర ఏర్పాట్లు..!



**శ్రీశైలం** : ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం ముమ్మర ఏర్పాటు చేస్తున్నది. ఇందులో భాగంగా ఈవో శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్ల కౌంటర్లను వేర్వేరు చోట్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాంతో కౌంటర్ల వద్ద క్యూలైన్లు సజావుగా నిర్వహించవచ్చన్నారు. ఉచిత దర్శనం క్యూలైన్లను రథశాల వద్ద నుంచి ప్రారంభించాలని.. అదనంగా క్యూలైన్లను సైతం ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధులకు, దివ్యాంగులకు, చంటిబిడ్డ తల్లులకు ప్రత్యేక క్యూలైన్లు ఉండాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక క్యూలైనును ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయం ఎదుట నుంచి ప్రారంభించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం విరాళా సేకరణ వద్ద వీల్‌చైర్స్‌ను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలన్నారు. క్యూలైన్లలో తొక్కిసలాట జరుగకుండా తగిన స్థాయిలో సెక్యూరిటీ సిబ్బందితో పాటు శివసేవకులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించిన తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాల్లో వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేసిన అత్యవసర గేట్లు సజావుగా పని చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని.. వాటిని సులభంగా గుర్తించేందుకు ఎర్ర రంగు వేయాలన్నారు.16 కంపార్ట్‌మెంట్ల ద్వారా ఉచిత దర్శనాలు
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో క్యూ కాంప్లెక్స్‌లో మొత్తం 16 కంపార్ట్‌మెంట్ల ద్వారా ఉచిత దర్శనాలకు అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే ఐదు కంపార్ట్‌మెంట్ల ద్వారా శీఘ్ర దర్శనాలు, మిగతా రెండు కంపార్ట్‌మెంట్ల ద్వారా భక్తులను అతిశీఘ్ర దర్శనాలకు అనుమతించనున్నట్లు తెలిపారు. క్యూకాంప్లెక్స్‌లో నిరంతరం అల్పాహారం, మంచినీరు, బిస్కెట్స్ అందజేయాలని చెప్పారు. మంచినీటి కుళాయిలు, వాష్‌బేషిన్ అన్నీ అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని వాటర్ పాయింట్లకు నిరంతరం నీటి సరఫరా జరగాలని చెప్పారు.సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..భక్తులు క్యూలైన్లను గుర్తించేందుకు వీలుగా అవసరమైన మేరకు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూ కాంప్లెక్స్‌లో శౌచాలయాల్లో శుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈవో వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు మురళీబాలకృష్ణ, నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీశైలప్రభ సంపాదకుడు సీ అనిల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీ చంద్రశేఖరశాస్త్రి, సెక్యూరిటీ పర్యవేక్షకులు మధుసూదనరెడ్డి, క్యూలైన్స్ విభాగం పర్యవేక్షకులు హిమబిందు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్ హత్యకేసులో పురోగతి.. కొద్ది గంటల్లోనే డీఎన్ఏ రిపోర్టు!



**హైదరాబాద్** :హైదరాబాద్ మీర్‌పేట్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. క్లూస్ టీమ్ ఇచ్చిన ఆధారాల ఆధారంగా వెంకట మాధవిని భర్త గురుమూర్తే హత్య చేసినట్లుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. దీంతో మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చారు. అతనిపై బీఎన్ఎస్ సెక్షన్ 101 కింద కేసు నమోదు చేశారు.గురుమూర్తి హత్య చేసిన ట్లుగా సాక్ష్యాధారాలతో నిరూపించేందుకు ఘటనాస్థలిలో దొరి కన టిష్యూ, వెంట్రుకలు, రక్తపు మరకలకు సంబంధించిన ఆధారాలను ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. అలాగే డీఎన్ఏ మ్యాచింగ్ కోసం మాధవి పిల్లలు, తల్లి నుంచి సేకరించిన శాంపిల్స్‌ను కూడా ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. ఎఫ్ఎస్ఎల్ నుంచి నివేదిక వచ్చిన తర్వాత గురుమూర్తిపై చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన మీర్‌పేట్‌లోని దారుణ ఘటనలో భార్యను ముక్కలు చేసి ఉడికించడానికి పొటాషియం హైడ్రాక్సైడ్‌ను వాడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాత్‌రూంలో కూర్చొని శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికేశాడని ఒక అంచనాకు వచ్చారు. ఈ నెల 18న మీర్‌పేట్ ఠాణా పరిధిలోని వెంకటేశ్వరకాలనీలో నివాసముండే పుట్ట వెంకట మాధవి మిస్సింగ్‌పై కేసు నమోదు అయ్యింది.ఈ కేసు దర్యాప్తులో ఆమె భర్తే అతి కిరాతకంగా ఆమెను చంపి, శరీరాన్ని ముక్కలు చేసి వేడి నీటిలో ఉడికించి, బొక్కలు పొడి చేసి బాత్‌రూమ్ ఫ్లష్ ద్వారా డ్రైనేజీలోకి పంపించాడని వెల్లడైంది. ఈ ఘటనపై నిందితుడు గురుమూర్తి పోలీసులకు రోజుకో మాట చెబుతూ ఆధారాలు చిక్కకుండా ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో సాంకేతిక పరమైన ఆధారాలు సేకరించేందుకు హైదరాబాద్ క్లూస్ టీమ్ హెడ్, సైంటిస్ట్ వెంకన్న బృందం సహకారం అందిస్తున్నది. బ్లూ రే టెక్నాలజీతో గురుమూర్తి ఇంట్లో నుంచి సేకరించిన ఆధారాలను మీర్‌పేట పోలీసులు విశ్లేషించారు. సాంకేతిక పరమైన ఆధారాలు, 14వ తేదీ రాత్రి నుంచి 16వ తేదీ రాత్రి వరకు నిందితుడు గురుమూర్తి సెల్‌ఫోన్ సిగ్నల్స్, కాల్స్‌తో పాటు సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను సేకరించారు. సాంకేతికపరంగా సేకరించిన అంశాలు, నిందితుడు గురుమూర్తి చెప్పిన అంశాలను విశ్లేషించి.. మాధవిని గురుమూర్తి హత్య చేసి, ఆమె మృతదేహాన్ని దొరక్కకుండా నిందితుడు ప్లాన్ చేసినట్లు ఒక నిర్ధారణకు వచ్చారు. హత్య కేసుగా మార్చిన తరువాత మరో సారి గురుమూర్తి ఇంట్లో సీన్ రికన్‌స్ట్రక్షన్ చేసి హత్య కేసులో పకడ్బందీ ఆధారాలను సేకరించి నిందితుడిని పోలీసులు అరెస్టు చేసే అవకాశాలున్నాయి.బాత్‌రూమ్‌నే అడ్డాగా చేశాడు..గురుమూర్తి తన భార్యతో గొడవ పడి ఆమెను హత్య చేశాడు. హత్య తరువాత ఆమె మృతదేహం కన్పించకుండా చేస్తే తనను ఎవరూ పట్టుకోరనే భావనలో ఉన్నాడు. దీంతో తన ఇంట్లో ఉన్న కత్తులతోనే మృతదేహాన్ని ముక్కలుగా చేశాడు. మొదట చేతులు, ఆ తరువాత రెండు కాళ్లు నరికి వాటిని రెండు భాగాలుగా చేసి బకెట్లో వేశాడు. హీటర్‌ను ఆన్ చేసి ఆ వేడి నీటిలో వాటిని ఉడికించాడు. మాంసం, బొక్కలు వేరుగా అయ్యేందుకు త్వరగా ఉడికేలా పొటాషియం హైడ్రాక్సైడ్‌ను కూడా వాడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాత్‌రూమ్‌లోనే శరీరాన్ని ముక్కలు ముక్కలుగా చేశాడు. బాత్‌రూమ్ బయట పెయింట్ కోసం ఉపయోగించే 25 లీటర్ల డబ్బాలో హీటర్ వేసి అందులో నీటని వేడి చేసినట్లు ఆధారాలు సేకరించారు. ముక్కలు మొత్తం మెత్తగా చేసి వాటిని టాయిలెట్‌లో వేసి ఫ్లష్ చేశాడు.అనంతరం బొక్కలను ఫంక్షన్ హాల్‌లో వంటలు చేసేందుకు ఉపయోగించే పెద్ద స్టౌపై కాల్చాడు. కాల్చిన బొక్కలను రోకలిపై వేసి దంచి, ఆ తరువాత వాటిని పొడి చేసి టాయిలెట్ ద్వారా డ్రైనేజీలోకి పంపించినట్లు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు.

# విజయసాయిరెడ్డి ఎంపీ సీటు ఆయనకే ఫిక్స్



**అమరావతి :** రాజ్యసభ ఎంపీలను అసెంబ్లీ ఎమ్మెల్యేలు ఓటు వేసి గెలిపిస్తారు. ఆ సంఖ్యాబలం చూస్తే ప్రతీ సీటూ కూటమికే దక్కుతుంది.రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వైసీపీ సీనియర్ నేత వి విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన ఇంకా మూడున్నర ఏళ్ళ పాటు ఆ పదవిలో కొనసాగవచ్చు. ఆయన పదవీ కాలం 2028 జూన్ 21 దాకా ఉంది. ఇదిలా ఉంటే ఏపీలో వైసీపీ నుంచి వైసీపీ తరపున రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యులలో ఆయన నాలుగో వారు.రాజ్యసభ ఎంపీలను అసెంబ్లీ ఎమ్మెల్యేలు ఓటు వేసి గెలిపిస్తారు. ఆ సంఖ్యాబలం చూస్తే ప్రతీ సీటూ కూటమికే దక్కుతుంది. మరి విజయసాయిరెడ్డి సీటు కూటమిలో ఏ పార్టీకి దక్కుతుంది అన్నది కూడా ఇక్కడ కీలకమైన చర్చగా ఉంది. కూటమిలో పెద్దన్నగా టీడీపీ ఉంది. ఆ తరువాత జనసేన బీజేపీ ఉన్నాయి. మరి ఈ మూడు పార్టీలలో ఎవరికి అంటే కచ్చితంగా బీజేపీకే ఈ సీటు వెళ్తుంది అని అంటున్నారు. ఏపీలో చూస్తే బీజేపీకి కేవలం ఎనిమిది మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కానీ జాతీయ స్థాయిలో అధికారంలో ఉండడంతో పాటు బీజేపీకి ఉన్న రాజకీయ పట్టు వల్ల ఆ పార్టీకి సీటు దక్కడం ఖాయమే అని అంటున్నారు.ఇక చూస్తే బీజేపీలో ఎవరికి అన్నది మరో చర్చ. అయితే బీజేపీ నుంచి ఇప్పటికే ఒక రాజ్యసభ సీటు ఏపీ కోటాలో వెళ్ళింది. ఆ సీటు తెలంగాణాకు చెందిన ఆర్ క్రిష్ణయ్యకు దక్కింది. ఆయన కూడా వైసీపీ ఎంపీగానే ఉంటూ రాజీనామా చేసి బీజేపీలో చేరి మళ్ళీ రాజ్యసభ సభ్యుడు అయ్యారు.విజయసాయిరెడ్డి ఆ విధంగా చేయలేదు. ఏకంగా రాజకీయ సన్యాసం అనేశారు. పైగా బలమైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు. దాంతో ఆయన వదిలేసిన ఆ సీటు ఆ మూడున్నరేళ్ల పదవీ కాలంతో కూడిన పెద్దల సభలో చాన్స్ మరో రెడ్డికే వెళ్తుంది అని ప్రచారం అయితే జోరుగా సాగుతోంది.బీజేపీ ఏపీలో బలపడాలని చూస్తోంది. దాంతో విపక్ష వైసీపీకి బలంగా ఉన్న రాయలసీమలో గట్టిగా పునాది వేసుకునేందుకు అక్కడ నుంచే మాజీ సీఎం బీజేపీ నేత అయిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం ఇస్తారని ప్రచారం సాగుతోంది. కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా రాయలసీమలో బీజేపీని మరింత పటిష్టం చేసుకోవాలని నిర్ణయించారని అంటున్నారు.మరో వైపు చూస్తే కిరణ్ కుమార్ రెడ్డికి ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు కూడా అప్పగిస్తారు అని అంటున్నారు. ఆ విధంగా ఏపీలో కమలం పార్టీ వికాసానికి రాచబాట వేసుకోవడానికి బీజేపీ చూస్తుంది అని అంటున్నారు. ఈ విధంగా ఖాళీ అయిన స్థానం తమదే అని బీజేపీ పెద్దలు స్పష్టం చేసారు అని అంటున్నారు దాంతో పోటీ పేచీకి ఎక్కడా కూటమి పార్టీలకు చాన్స్ లేనే లేదు అని తెలుస్తోంది. మొత్తానికి కిరణ్ కుమార్ రెడ్డికి ఈ విధంగా విజయసాయిరెడ్డి పెద్దల సభలో దారులు తెరచారా అన్న చర్చ వస్తోంది.

బీజేపీకి ఈ సీటు దక్కితే మాత్రం ఏపీ నుంచి బేజేపీ కోటాలో రాజ్యసభ బలం రెండు కి చేరుకుంటుంది. మరో ఏడాది కనుక ఆగితే మరిన్ని రాజ్యసభ ఖాళీలు వస్తాయని అంటున్నారు. ఏది ఏమైనా ఏపీలో బీజేపీ బలపడేందుకు ఈ పరిణామం దోహదపడుతోందని అంటున్నారు. ఏపీ నుంచి ఖాళీ అయిన ఈ రాజ్యసభ సీటు విషయంలో కూటమి పెద్దలు సమావేశమై తొందరలోనే నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# విజయసాయి రాజీనామా వేళ... వైరల్ గా కేతిరెడ్డి కామెంట్స్!

**అమరావతి :** ఈ సమయంలో వైసీపీ కీలక నేతల్లో ఒకరు, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన పోస్ట్ ఈ సందర్భంగా ఆసక్తికరంగా మారింది.వైసీపీ కీలక నేత, వైఎస్ ఫ్యామిలీకి అత్యంత సన్నిహితుడైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ పరిణామంపై ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో వైసీపీ కీలక నేతల్లో ఒకరు, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన పోస్ట్ ఈ సందర్భంగా ఆసక్తికరంగా మారింది.అవును... వైసీపీ కీలక నేత విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పేడం.. ఈ క్రమంలో తాజాగా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా సమర్పించడం, దాన్ని పెద్దల సభ ఛైర్మన్ జగదీప్ దన్ కడ్ ఆమోదించడం చకచకా జరిగిపోయాయి. సాయిరెడ్డి తీసుకున్న ఈ సంచలన నిర్ణయంపై అటు చంద్రబాబు, ఇటు షర్మిల స్పందించగా.. ఈ సమయంలో కేతిరెడ్డి ట్వీట్ పై చర్చ మొదలైంది.ఇందులో భాగంగా... విజయసాయిరెడ్డి రాజీనామాపై స్పందించిన షర్మిల... జగన్ కు ఏమీ చెప్పకుండా విజయసాయిరెడ్డి రాజీనామా చేయరని.. విజయసాయిరెడ్డి ఈ సమయంలో వైసీపీని వీడారంటే అది



చిన్న విషయం కాదని.. ఇంతకాలం విజయసాయిని బీజేపీ దగ్గర ఉంచే కేసుల విచారణ సాగకుండా జగన్ చేశారని ఆరోపించారు.మరోపక్క ఇదే విషయంపై తాజాగా స్పందించిన చంద్రబాబు... విజయసాయిరెడ్డి రాజీనామా అనేది వాళ్ల పార్టీ అంతర్గత సమస్య అని.. ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చని.. తాను ఆ విషయంపై ఇంతకుమించి కామెంట్ చేయనని అన్నారు. మరోపక్క.. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు అస్త్ర సన్యాసమా అంటూ టీడీపీ నేతలు మండిపడుతున్నారు.ఈ సమయంలో విజయసాయిరెడ్డి నిజంగానే రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నారా.. లేక, ఇది జగన్ వ్యూహాల్లో భాగమా.. అదీగాక, త్వరలో విజయసాయి కాషాయ కండువా కప్పుకునే అవకాశం ఉందా.. గతంలో సుజనా చౌదరి, సీఎం రమేష్ చేసినట్లే చేయబోతున్నారా అనే చర్చలు సాగుతున్నాయి.ఈ సమయంలో... "రాజకీయాల్లో ఏదీ అనుకోకుండా జరగదు" అంటూ ఓ ట్వీట్ కేతిరెడ్డి ఎక్స్ లో ప్రత్యక్షమైంది. ఇందులో భాగంగా... "రాజకీయాల్లో అనుకోకుండా ఏదీ జరగదు.. ఒకవేళ జరిగితే, అది ఆ విధంగా ప్లాన్ చే యబడిందని మీరు పందేం కూడా వేయవచ్చు" అని ఫ్రాంక్లిన్ డీ. రూజ్ వెల్ట్ కొటేషన్ ను పోస్ట్ చేశారు కేతిరెడ్డి.దీంతో... ఈ ట్వీట్ ని, సడన్ గా రాజకీయాలకు గుడ్ బై అంటూ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను పోల్చి చూస్తూ స్పందిస్తున్నారు నెటిజన్లు. అంటే... విజయసాయిరెడ్డి రాజీనామా అనేది ప్లాన్ చేయబడిన ఓ ఆసక్తికర పరిణామమా అనే చర్చా తెరపైకి తెస్తున్నారు.

దీంతో.. దీనిపై కేతిరెడ్డి మరింత వివరంగా స్పందిస్తారా.. లేక, ఇచ్చిన హింటే ఎక్కువ అని ఇక్కడితో వదిలేస్తారా అనే కామెంట్లు దర్శనమిస్తున్నాయి. ఇదే సమయంలో... "మాస్టర్ ప్లాన్స్ ఫ్రమ్ జగన్" అనే కామెంట్లూ దర్శనమిస్తుండటం గమనార్హం!

# వివేకా హత్య, జగన్ అక్రమాస్తుల కేసు... సాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు!



**అమరావతి :** ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపిన వివేకానంద రెడ్డి హత్య కేసుపై తాజాగా విజయసాయిరెడ్డి స్పందించారు.వైసీపీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి.. శుక్రవారం ప్రకటించినట్లుగానే శనివారం తన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ కు సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకానందరెడ్డి మరణంపై కీలక వ్యాఖ్యలు చేశారు.అవును... ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపిన వివేకానంద రెడ్డి హత్య కేసుపై తాజాగా విజయసాయిరెడ్డి స్పందించారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు నుంచి తప్పించుకోవడంలో భాగంగానే రాజీనామా చేశారనే ఆరోపణలు ఖండిస్తూ... నాడు అవినాశ్ రెడ్డికి కాల్ చేసినప్పుడు ఏమి జరిగిందనే విషయాలను వెల్లడించారు.ఇందులో భాగంగా... వైఎస్ వివేకానందరెడ్డి చనిపోయినట్లు తెలిసి షాకైనట్లు చెప్పిన సాయిరెడ్డి.. వెంటనే వైఎస్ అవినాష్ రెడ్డికి ఫోన్ చేయగా.. అవినాష్ మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని చెప్పారు. ఆ వ్యక్తి తనతో.. వివేకా గుండెపోటుతో చనిపోయినట్లు చెప్పారని.. నాడు ఫోన్ లో వచ్చిన సమాచారమే తాను మీడియాకు చెప్పానని సాయిరెడ్డి వివరణ ఇచ్చారు.ఇదే సమయంలో... తాను భగవంతుడి మీద ప్రమాణం చేసి నిజమే చెబుతున్నాను అని చెబుతూ... తాను ఎలాంటి పదవులు ఆశించో, కేసులు మాఫీ చేస్తారని హామీ తీసుకునో ఈ రాజీనామా చేయడం లేదని.. కేసులకు భయపడే వ్యక్తి తాను కాదని.. కేవలం తన వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేశానని సాయిరెడ్డి మరోసారి స్పష్టం చేశారు.ఎవరి బలవంతమూ లేదు, బెదిరింపూ లేదు, పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే వైసీపీ సభ్యత్వానికి, రాజ్యసభకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన విజయసాయిరెడ్డి.. తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ కు సమర్పించానని.. ఆయన దాన్ని ఆమోదించారని చెప్పారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఇక తన రాజీనామా విషయంపై లండన్ లో ఉన్న వైఎస్ జగన్ తో తాను మాట్లాడి అన్ని విషయాలు వివరించినట్లు చెప్పిన సాయిరెడ్డి.. జగన్ తో మాట్లాడిన తర్వాతే తన ఫైనల్ నిర్ణయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. ఇక పార్టీకి రేపు రాజీనామా చేస్తానని అన్నారు. రాజకీయాల నుంచే తప్పుకున్నాక ఇక తనకు ఎలాంటి సభ్యత్వం ఉండదని అన్నారు.ఇదే సమయంలో... రాజకీయ జీవితంలో తాను ఏనాడూ అబద్ధాలు చెప్పలేదని.. మూడు తరాలుగా జగన్ కుటుంబంతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని.. ఆ కుటుంబంతో ఏ రోజూ విభేదాలు లేవని.. ఇంతవరకు రాలేదని.. భవిష్యత్తులోనూ వచ్చే అవకాశం లేదని సాయిరెడ్డి స్పష్టం చేశారు.నాడు జగన్ తో కలిసి ఉన్న కేసుల విషయంలోనే తనను అప్రూవర్ గా మారమని ఒత్తిడి తెచ్చారని.. అందుకు తాను నిరాకరించానని.. దైవాన్ని నమ్మిన వ్యక్తిగా నమ్మకద్రోహం, మోసం సాయిరెడ్డి అన్నారు.

# దిగిరావే బంగారం : వరుసగా 8వ రోజూ ఎగబాకిన పసిడి

**హైదరాబాద్ :**గోల్డ్ రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. శుక్రవారం మార్కెట్లు క్లోజ్ అయ్యే టైంకి ఆల్ టైం హైకి చేరుకున్నాయి.

గోల్డ్ రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. శుక్రవారం మార్కెట్లు క్లోజ్ అయ్యే టైంకి ఆల్ టైం హైకి చేరుకున్నాయి. వరుసగా 8వ రోజూ ధర పెరగడంతో 99.9 శాతం స్వచ్ఛత ఉన్న బంగారం ధర పది గ్రాములు రూ.83,100కు చేరుకుంది. బంగారం ధర రూ.83,000 చేరడం ఇదే తొలిసారి.ఎరగడమే కానీ, తరగడమనేది బంగారం ధరల్లో కనిపించడం లేదు. ఎప్పటికప్పుడు ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ సరికొత్త రికార్డులను చేరుకుంటూనే ఉంది. తాజాగా ఆల్ టైం హైకి చేరుకుని సగటు వినియోగదారులకు అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. శుక్రవారం గ్రాము బంగారానికి రూ.200 పెరిగింది. దీంతో 99.9 స్వచ్ఛత ఉన్న బంగారం రూ.83,100, 99.5 శాతం ఉన్న బంగారం 82,700 చేరింది.ఇక పసిడి ధర ఎగిరెగిరి



పడుతుండటంతో వెండి కూడా అదే దారిలో పయనించింది. కిలో వెండి ధర రూ.500 పెరిగి 94,000 చేరింది.

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత బులియన్ మార్కెట్ జెట్ స్పీడుతో పరుగులు తీస్తోంది. సుంకాలు, వాణిజ్య విధానాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి పెరిగింది. ఈ పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడిగా ఇన్వెస్టర్లు బులియన్ మార్కెట్ ను ఆశ్రయిస్తున్నారు. దీంతో గోల్డ్ కు క్రేజ్ పెరుగుతోందని బులియన్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అంతర్జాతీయ కమోడిటీస్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) ఒక దశలో 15.50 డాలర్ల పెరిగి 2,780.50 డాలర్లకు చేరింది. వెండి సైతం 1.53 శాతం ఎగబాకి 31.32 డాలర్లకు చేరింది. ఇక ఢిల్లీలో శనివారం ఉదయం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.75,710 వద్ద ట్రేడ్ అవుతోంది.

# కాల్పుల విరమణ ఒప్పందం.. నలుగురు మహిళా సైనికులను విడుదల చేసిన హమాస్



**ఇజ్రాయెల్:**ఇజ్రాయెల్– హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అందుకు అనుగు ణంగా తమ చెరలో ఉన్న ఇజ్రాయెల్‌కు చెందిన నలుగురు మహిళా సైనికులను హమాస్ శనివారం విడుదల చేసింది. ఆ నలుగురిని మిలిటరీ యూనిఫామ్‌లో తీసుకొచ్చి రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. అనంతరం వారిని ఇజ్రాయెల్‌కు తీసుకెళ్లారు. వీరిని విడుదల చేసినందుకు గానూ ఇజ్రాయెల్ సైతం 100కు పైగా పాలస్తీనియన్లను విడిచిపెట్టింది.ప్రస్తుతం విడుదలైన మహి ళా సైనికులను 2023 అక్టోబర్ 7న గాజా సరిహద్దుకు సమీపంలోని వహల్ ఓజ్ మిలిటరీ బేస్ నుంచి హమాస్ బంధించి తీసుకెళ్లింది.

అప్పటి నుంచి 477 రోజులుగా ఆ మహిళా సైనికులు హమాస్ చెరలోనే ఉన్నారు. కాగా, కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలిరోజు గాజా నుంచి ముగ్గురు ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రతిగా ఇజ్రాయెల్ కూడా తమ జైళ్లలో ఉన్న 100 మందికిపైగా పాలస్తీ నియనన్లకు విముక్తి కల్పించి వారిని రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించింది. కాగా, 42 రోజుల తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ చెరలో ఉన్న 2,000 మందిని ఇజ్రాయెల్ వదిలిపెట్టనుండగా.. హమాస్ సైతం తమ చెరలో ఉన్న 94 మంది బందీల్లో 33 మందికి విముక్తి కల్పించనుంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ కోత.. రోగికి సర్జరీ నిలిపివేసిన డాక్టర్లు



**చండీగఢ్:** ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఒక రోగికి సర్జరీ చేస్తున్నారు. అయితే విద్యుత్ కోత కారణంగా ఆపరేషన్ థియేటర్‌లోని ఎమర్జెన్సీ లైట్లు ఆగిపోయాయి. దీంతో ఆ రోగికి శస్త్రచికిత్సను డాక్టర్లు నిలిపివేశారు. కరెంట్ తిరిగి వచ్చే వరకు వైద్యులు వేచి ఉన్నారు. దీని గురించి ఒక డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పంజాబ్‌లోని పాటియాలాలో ఈ సంఘటన జరిగింది. ఇటీవల ప్రభుత్వ రాజేంద్ర ఆసుపత్రికి చెందిన వైద్యుల బృందం ఆపరేషన్ థియేటర్‌లో ఒక రోగికి ఆపరేషన్ చేశారు. అయితే ఉన్నట్టుండి కరెంట్ పోయింది. దీంతో ఆపరేషన్ థియేటర్‌లోని ఎమర్జెన్సీ లైట్లు ఆగిపోయాయి. విద్యుత్ పరికరాలు కూడా పనిచేయలేదు. ఈ నేపథ్యంలో డాక్టర్లు ఆ రోగికి ఆపరేషన్ నిలిపివేశారు. కరెంట్ రాకకోసం ఎదురుచూశారు.కాగా, ఆ రోగికి ఆపరేషన్ చేస్తున్న బృందంలోని ఒక వైద్యుడు ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న ఈ దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో ఆ రోగికి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడి యాలో వైరల్ అయ్యింది. దీంతో పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లు వెత్తాయి.మరోవైపు పంజాబ్ ఆరోగ్య మంత్రి బల్బీర్ సింగ్ ఈ సంఘటనపై స్పందించారు. ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ బ్యాకప్ వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని తెలిపారు. విద్యు త్ పునరుద్ధరణ వెంటనే జరిగిందని చెప్పారు. అయితే ఆ డాక్టర్ భయపడి ఈ వీడియోను రికార్డ్ చేసినట్లు ఆయన ఆరోపించారు. ఆ రోగికి సర్జరీలో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది ఎల్లప్పుడూ రోగి సంరక్షణపై దృష్టిసారించాలని మంత్రి బల్బీర్ సింగ్ సూచించారు.

# విజయసాయి రెడ్డి రాజీనామాపై ఎట్టకేలకు స్పందించిన వైసీపీ



**అమరావతి :** విజయసాయి రెడ్డి రాజీనామాపై ఎట్టకేలకు వైసీపీ అధిష్ఠానం స్పందించింది. విజయసాయి రెడ్డి నిర్ణయాన్ని ఆమోదిం చకపోయినప్పటికీ గౌరవిస్తున్నామని తెలిపింది. విజయాలు, కష్టకాలంలో పార్టీకి మూలస ్తంభంగా అండగా ఉన్నారని తెలిపింది .రాజ కీయాలను వీడి సేద్యం వైపు వెళ్లాలని విజయసాయి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని వైసీపీ తెలిపింది. పార్టీ అభివృద్ధ కోసం ఆయన అందించిన సహకారం ఎప్పటికీ తమకు అమూల్యమైనదిగానే ఉంటుందని స్పష్టం చేసింది. భవిష్యత్తు కార్యాచరణ కోసం విజయసాయికి శుభాకాంక్షలు తెలిపింది.రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని విజయసాయి రెడ్డి చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇన్నిరోజులు పార్టీలో నంబర్ 2గా వ్యవహరించిన ఆయన.. వైసీపీని వీడుతున్నానని ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. రాజకీయాలకు గుడ్ బై చెప్పిన ఆయన.. ఇవాళ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా విజయసాయి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ను రాజీనామా చేయడానికి ముందు జగన్‌తో అన్ని విషయాలను చర్చించానని తెలిపారు. పదవికి రాజీనామా చేయడం సరికాదని కూడా జగన్ సూచించారని చెప్పారు. కానీ పదవికి న్యాయం చేయలేకపోతున్నా కాబట్టే రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అబద్ధాలు చెప్పకుండా ఈ రోజుల్లో రాజకీయాలు చేయడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. దైవ భక్తుడిగా నేను అబద్ధాలు చెప్పలేను.. అందుకే తప్పుకుంటున్నానని వివరించారు.వైసీపీ కోసం 2014 నుంచి సర్వశక్తులూ వినియోగించానని విజయసాయిరెడ్డి తెలిపారు. కార్యకర్తల కోసమే నిరంతరం పనిచేశానని పేర్కొన్నారు. తాను వీడినంత మాత్రాన పార్టీకి నష్టం లేదని అన్నారు. తనలాంటి వాళ్లు పార్టీలో ఇంకా ఉన్నారని.. భవిష్యత్తులో వస్తారని స్పష్టం చేశారు

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. ఈ మార్గాల్లో వెళ్లకపోవడం బెటర్!



**హైదరాబాద్ :**రిపబ్లిక్ డే వేడుకల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆదివారం ట్రాఫిక్‌ఆంక్షలు విధించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు, రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్ర మాల దృష్ట్యా ఆంక్షలు విధించారు. జనవరి 26వ తేదీ ఉదయం 7.30 గంటల నుంచి ఉదయం11.30 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి.పంజాగుట్ట, బేగంపేట, సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలైన టివోలీ ఎక్స్ రోడ్స్, ప్లాజా ఎక్స్ రోడ్డు మార్గాలను మూసివేయనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు షెడ్యూల్ కంటే ముందే బయల్దేరి రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని సూచించారు.

# పశ్చిమ బెంగాల్‌లో మరో తృణమూల్ నేతపై కాల్పులు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు చెందిన మరో నేతపై కాల్పులు జరిగాయి. పట్టపగలు అంతా చూస్తుండగానే సాయుధ వ్యక్తులు టీఎంసీ నేతపై కాల్పులు జరిపారు. తీవ్ర బుల్లెట్ గాయాలైన ఆయనను హాస్పిటల్‌కు తరలించారు. అయితే ఆ నేత పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని నోడఖాలిలో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం బైక్‌పై వెళు ్తున్న స్థానిక టీఎంసీ నేత కృష్ణపాద మండల్‌పై కొందరు వ్యక్తులు దగ్గర నుంచి కాల్పులు జరిపి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆయనను కోల్‌కతాలోని ఆసుపత్రికి అందిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 15 శాతం వృద్ధి.. ఎన్పీఏల్లో పురోగతి ఇలా..!




**హైదరాబాద్ :**ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నికర లాభం 15 శాతం పెంచుకుంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 తృతీయ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.11,792 కోట్లు (15శాతం) గడించింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.10,272 కోట్ల నికర లాభం గడించింది. వివిధ రూపాల్లో బ్యాంకు ఆదాయం రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు పెరిగింది.2023-24 తృతీయ త్రైమాసికంలో బ్యాంకు వడ్డీ ఆదాయం రూ.36,695 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.41,300 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల మొండి బకాయిలు (ఎన్పీఏ) 2.3 నుంచి 1.96 శాతానికి తగ్గాయి. నికర మొండి బకాయిలు (ఎన్పీఏ) 0.44 నుంచి 0.42 శాతానికి దిగి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో 14.61 నుంచి 14.71 శాతానికి పెరిగింది.

# పద్మ అవార్డులను ప్రకటించిన కేంద్రం.. పారాలింపియన్ హర్వీందర్‌కు పద్మశ్రీ



**ఢిల్లీ :**భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవా ర్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జో నస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు.పద్మ అవా ర్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

# లైంగిక బంధానికి ఓకే అందుకు లైసెన్స్ కాదు.. కోర్టు కీలక వ్యాఖ్యలు!




**ఢిల్లీ:** తనపై ఆ మహిళ చేసిన అభియోగాలకు వ్యతిరేకంగా సదరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.ఇటీవల కాలంలో ఏది లైంగిక వేధింపు, మరేది కాదు అనే విషయాలపై ఉన్నత న్యాయస్థానాలు పలు స్పష్టమైన ఆదేశాలు, వివరణలు ఇస్తున్న సంగతి తెలిసిందే! ఈ సమయంలో తనపై ఓ మహిళ చేసిన లైంగిక ఆరోపణలకు వ్యతిరేకంగా ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేసిన పిటీషన్ పై విచారణ చేపట్టిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార ఆరోపణలు కొట్టివేసింది!అవును... కర్ణాటకలో అశోక్ కుమార్ అనే వ్యక్తి 2017 నుంచి సర్కిల్ ఇనిస్పెక్టర్ (సీఐ) గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అప్పటి నుంచి ఓ మహిళతో సన్నిహిత సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే... ఏమైందో ఏమో కానీ అతడు తనను శరీరకంగా, లైంగికంగా వేధిస్తున్నాడంటూ 2021 మే నెలలో సదరు మహిళ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.ఇదే సమయంలో.. తాను ఇచ్చిన కంప్లైట్ ను వెనక్కి తీసుకోకపోతే తన పిల్లలకు హాని చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించింది. అదేవిధంగా.. 2021 నవంబర్ నెలలో తనను ఓ హోటల్ కు తీసుకెళ్లి, బలాంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడని.. అనంతరం తనను సమీపంలోని బస్టాండ్ లో వదిలి వెళ్లినట్లు తెలిపింది.ఈ ఘటన పైనా ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో... తనపై ఆ మహిళ చేసిన అభియోగాలకు వ్యతిరేకంగా సదరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చెపట్టిన ఉన్నత న్యాయస్థానం తాజాగా కీలక వ్యాఖ్యలు చేస్తూ.. సీఐపై అత్యాచార అభియోగాలను కొట్టివేసింది.ఇందులో భాగంగా... పరస్పర అంగీకారంతో కొనసాగిన లైంగిక సంబంధాన్ని అత్యాచారంగా పరిగణించలేమని.. అయితే, లైంగిక బంధానికి పరస్పర అంగీకారం అంటే మహిళపై దాడి చేయడానికి పురుషుడికి లైసెన్స్ ఇచ్చినట్లు కాదని పేర్కొంది. ఇదే సమయంలో.. దాడి, బెదిరింపుల అభియోగాలను సమర్థిస్తూ.. వీటిపై సీఐ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపింది.

# రాజీనామా ప్రచారం ఉత్తిదే.. అయోధ్య రామిరెడ్డి



**అమరావతి :**వైసీపీ నేత వి.విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆళ్ల అయోధ్యరామిరెడ్డి కూడా ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది.రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంపై వైసీపీ నేత, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి స్పందించారు. తనపై జరుగుతున్న ప్రచారం అంతా ఉత్తిదేనని ఖండించారు. తాను వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.వైసీపీ నేత వి.విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆళ్ల అయోధ్యరామిరెడ్డి కూడా ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది. సోషల్ మీడియాతోపాటు ప్రధాన పత్రికల్లో పతాక శీర్షికల్లో ఈ వార్త ప్రచురితమైంది. అయితే ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అయోధ్యరామిరెడ్డి ఈ అంశంపై శుక్రవారం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఎన్నో ఊహాగానాలు వినిపించాయి. నెక్ట్స్ అయోధ్యరామిరెడ్డేనంటూ అంతా చర్చించుకున్నారు. అయితే తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంపై అయోధ్యరామిరెడ్డి శనివారం స్పందించారు. తాను వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేస్తూ రాజీనామా ప్రచారాన్ని ఖండించారు.విజయసాయిరెడ్డి, అయోధ్యరామిరెడ్డి బాగా సన్నిహితులు. దీంతోనే విజయసాయిరెడ్డి తర్వాత అయోధ్యరామిరెడ్డే రాజీనామా చేస్తారని ప్రచారం జరిగింది. వైసీపీలో టాప్ టెన్ లీడర్లలో ఈ ఇద్దరిదీ అగ్రస్థానం. దీంతో పార్టీలో కలకలం రేగింది. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి స్వయంగా ప్రకటించగా, విదేశాల్లో ఉన్న అయోధ్యరామిరెడ్డిపై ఊహాగానాలు షికారు చేశాయి. దీంతో రంగంలోకి దిగిన అయోధ్యరామిరెడ్డి తాను పార్టీని వీడేది లేదంటూ క్లారిటీ ఇచ్చారు. అయోధ్యరామిరెడ్డి రాజ్యసభా సభ్యత్వం మరో ఏడాది ఉన్నట్లు చెబుతున్నారు. తన పదవీ కాలం ఉన్నంతవరకు ఎంపీగా కొనసాగుతానని అయోధయరామిరెడ్డి తేల్చిచెప్పారు.

# సివిల్స్ కు ప్లాన్ చేస్తున్నారా? కొత్త రూల్ తెలుసా?




**హైదరాబాద్ :**జనవరి 22న విడుదలైన సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ రూల్స్ 2025 ప్రకారం సివిల్స సర్వీసెస్ పరీక్షకు అప్లికేషన్ ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.గతానికి భిన్నంగా సివిల్స్ మీద ఆసక్తి అంతకంతకూ ఎక్కువ అవుతోంది. గతంలో కొన్ని వర్గాలు వారు మాత్రమే సివిల్స్ ను టార్గెట్ చేసేవారు. ఇప్పుడు అందుకుభిన్నంగా దేశంలోనే అత్యంత క్లిష్టమైన ఈ పోటీ పరీక్షకు ప్లాన్ చేస్తునవోళ్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇదిలా ఉంటే.. తాజాగా సివిల్స కు ప్రిపేరవుతున్న వారంతా అపే గ్రేడ్ కావాల్సిన సమాచారం ఒకటి వచ్చింది. సివిల్స్ పరీక్షలకు సంబంధించి కొత్త నిబంధనను యూపీఎస్సీ తీసుకొచ్చింది.గతానికి భిన్నంగా ఇప్పుడు ప్రిలిమనరీ పరీక్షలకు అప్లై చేసుకునే వేళలోనే అభ్యర్థుల వయసు.. రిజర్వేషన్ కోటాకు సంబంధించిన ధ్రువపత్రాల్ని సమర్పించటం తప్పనిసరి చేసింది. ఇటీవల ప్రకటించిన కొత్త నియమావళి ప్రకారం ఈ మార్పు వచ్చింది.గతంలో ప్రిలిమనరీ పరీక్షలో అర్హత సాధించిన తర్వాతే అభ్యర్థులు తమ వయసు.. రిజర్వేషన్ ధ్రువీకరణ పత్రాల్ని సమర్పించాల్సి వచ్చేది.ఇటీవల మాజీ ఐఏఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేద్కర్ తప్పుడు ఓబీసీ.. మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి.. దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ కు ఎంపిక కావటం తెలిసిందే. ఈ నేపథ్యంలో అలాంటి పొరపాట్లు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెబుతున్నారు. జనవరి 22న విడుదలైన సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ రూల్స్ 2025 ప్రకారం సివిల్స సర్వీసెస్ పరీక్షకు అప్లికేషన్ ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.సదరు దరఖాస్తులోనే పుట్టిన తేదీ.. కులం.. వర్గం.. విద్యార్హతలు.. సర్వీస్ ప్రిఫరెన్స్ లు పేర్కొనాలి. అలానే వాటికి సంబంధించిన రుజువుల పత్రాల్ని కచ్చితంగా అప్ లోడ్ చేయాలి. ఒకవేళ అప్లికేషన్ తో పాటు రుజువుల్ని అప్ లోడ్ చేయకుంటే మాత్రం అభ్యర్థిత్వం రద్దు చేస్తారు. మే 25నజరిగే సివిల్ సర్వీసెస్ ప్రిలిమనరీ పరీక్ష ద్వారా 979 మందిని భర్తీ చేయనున్నారు. ఇందులో దివ్యాంగులకు 38 పోస్టులు కేటాయించారు. అప్లికేషన్లు అప్ లోడ్ చేయటానికి ఫిబ్రవరి 11 సాయంత్రం ఆరు గంటల్లోపు అప్లై చేయాల్సి ఉంటుంది.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై కేఏ పాల్ ఘాటు వ్యాఖ్యలు!

**అమరావతి :** చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై కేఏ పాల్ విచురుకుపడ్డారు. ఈ గ్యాప్ లో సీఎం చంద్రబాబుపైనా మండిపడ్డారు.మెగా స్టార్ చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల పై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ మరోసారి విరుచుకుపడ్డారు. అంశం ఏదైనా, సందర్భంగా మరేదైనా పవన్ ప్రస్థావన వస్తే అంతెత్తున విరుచుకుపడే పాల్.. తాజాగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 500 కోట్ల రూపాయలు అప్పు చేయడం, అందులో డిప్యూటీ సీఎం పాత్రపైనా ఫైర్ అయ్యారు.అవును... చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై కేఏ పాల్ విచురుకుపడ్డారు. ఈ గ్యాప్ లో సీఎం చంద్రబాబుపైనా మండిపడ్డారు. ఇందులో భాగంగా... ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి 8 నెలలు కాగా.. ఇప్పటికే సుమారు రూ.1.20 లక్షలు అప్పు చేశారని.. అంటే నెలకు 15వేల కోట్లు, రోజుకి 500 కోట్ల చొప్పున అప్పు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ నేపథ్యంలోనే చిరంజీవి, పవన్ కల్యాణ్ ప్రస్థావన తెచ్చిన పాల్... నాడు చిరంజీవి వల్ల కాంగ్రెస్ పార్టీకి పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టార్ అయిపోయాడని.. ఇప్పుడు టీడీపీ, బీజేపీలకు పదవి కోసం బానిసైపోయాడు అంటూ విమర్శించారు. అయినప్పటికీ కొంతమంది ఇంకా పవన్ కల్యాణ్ పేరు ఎత్తుతున్నారని పాల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా వీరి సామాజికవర్గం ప్రస్థావన తెచ్చిన పాల్.. వాళ్లలో చాలా మంది సిగ్గులేని వారు ఉన్నారని.. వాళ్లు మాత్రమే "డిప్యూటీ సీఎం తాలూకా" అని బోర్డులు పెట్టుకుంటున్నారని ఘాటుగా స్పందించారు. మోడీ వచ్చినప్పుడు పవన్ స్లోగన్స్ చేయాలని మెసేజ్ లు పెడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి.ఇదే సమయంలో... తన కొడుకును ముఖ్యమంత్రి చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తుంటే.. తన



తప్పులను చంద్రబాబుపైకి నెట్టేసి 2029లో తాను సీఎం కావాలని పవన్ ప్లాన్ చేస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేసిన పాల్... కేవలం పదవుల కోసం ప్రాకులాటే తప్ప రాష్ట్రాన్ని బాగు చేయాలనే ఆలోచన నేతల్లో ఉన్నట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మై ఫ్రెండ్ బిల్ గేట్స్ గిఫ్ట్ : చంద్రబాబు ట్వీట్




**అమరావతి :**తన జీవిత చరిత్ర ఆధారంగా "సోర్స్ కోడ్" అనే పుస్తకాన్ని చంద్రబాబుకు ప్రదానం చేశారు బిల్ గేట్స్. త్వరలో ఈ పుస్తకాన్ని విడుదల చేయనున్నారు.మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఓ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. తనకు గిఫ్ట్ ఇచ్చిన బిల్ గేట్స్ కు ట్యాంక్స్ చెబుతూ ఎక్స్ లో చంద్రబాబు ట్వీట్ చేశారు. బిల్ గేట్స్, చంద్రబాబు మధ్య 30 ఏళ్లుగా స్నేహం ఉంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈ ఇద్దరు తాజాగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన ఓల్డ్ ఫ్రెండ్ చంద్రబాబుకు బిల్స్ గేట్స్ ఓ గిఫ్ట్ ఇచ్చారు. దాన్ని ఎక్స్ వేదికగా చంద్రబాబు ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు బిల్ గేట్స్ ఏ గిఫ్ట్ ఇచ్చారని ఆ ఇద్దరి భేటీ తర్వాత చర్చ జరిగింది. అయితే తనకు బిల్ గేట్స్ ఇచ్చిన గిఫ్ట్ ఇదేనంటూ చంద్రబాబు చెప్పడంతో సస్పెన్స్ తొలగిపోయింది. తన జీవిత చరిత్ర ఆధారంగా "సోర్స్ కోడ్" అనే పుస్తకాన్ని చంద్రబాబుకు ప్రదానం చేశారు బిల్ గేట్స్. త్వరలో ఈ పుస్తకాన్ని విడుదల చేయనున్నారు. అయితే ఆ కార్యక్రమానికి ముందుగానే సీఎం చంద్రబాబుకు ఓ కాపీ బహూకరించారు. దీన్ని చదివిన చంద్రబాబు ఎక్స్ వేదికగా బిల్ గేట్స్ ను అభినందించారు. తన స్నేహితుడు ఇచ్చిన పుస్తకంలో ఆయన కళాశాల రోజుల నుంచి మైక్రోసాఫ్ట్ నెలకొల్పే వరకు సాగించిన ప్రయాణం స్ఫూర్తిదాయకంగా ఉందని సీఎం అభినందించారు.దావోస్‌లో బిల్ గేట్స్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీలో ఆరోగ్యం, ఏఐ, ఇన్నోవేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానించిన విషయం తెలిసిందే. చంద్రబాబు ప్రతిపాదనపై తన సహచరులతో చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటానని త్వరలో రాష్ట్రానికి వస్తానని బిల్ గేట్స్ చెప్పారు.అదేవిధంగా చంద్రబాబు చొరవతో 1995లో హైదరాబాద్ వచ్చిన బిల్ గేట్స్ అక్కడ మైక్రోసాఫ్ట్ ను కంపెనీని ప్రారంభించారు. అప్పటి నుంచి బాబు, బిల్ గేట్స్ మధ్య మంచి అనుబంధం కొనసాగుతోంది. ఇక ఏఐలో పెట్టుబడులు పెట్టమని ఆహ్వా నించడంతోపాటు మిలిందా-గేట్స్ ఫౌండేషన్ ద్వారా దక్షిణ భారత్ లో ప్రజా సేవ చేయాలని బిల్ గేట్స్ ను సీఎం కోరారు. గేట్స్ ఫౌండేషన్ కు రాష్ట్రాన్ని కేంద్రంగా అభ్యర్థించారు.

# ఇండిగో: బిజినెస్ లో తోపు.. లాభాల్లో మాత్రం నేలచూపు!

**ఢిల్లీ :** దేశీయ విమానయాన రంగంలో తోపు. దేశీయంగా రూటు ఏదైనా ఇండిగో విమాన సర్వీసులు పది ఉంటే.. మిగిలిన అన్నీ కలిపి కూడా ఐదు కూడా ఉండని పరిస్థితిఇండిగో.. దేశీయ విమానయాన రంగంలో తోపు. దేశీయంగా రూటు ఏదైనా ఇండిగో విమాన సర్వీసులు పది ఉంటే.. మిగిలిన అన్నీ కలిపి కూడా ఐదు కూడా ఉండని పరిస్థితి. దేశీయంగా తిరుగులేని విధంగా దూసుకెళుతున్న ఇండిగో మూడో క్వార్టర్ ఫలితాలు తాజాగా వెల్లడయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి వచ్చిన లాభాలతో పోలిస్తే దాదాపు రూ.500 కోట్ల మేర లాభాలు తగ్గటం షాకింగ్ గా మారింది.వ్యాపారం జోరున సాగుతున్న వేళ.. లాభాలు తగ్గటం ఏమిటి? ఎందుకిలా? అన్నది ప్రశ్న. ఇటీవల కాలంలో విమాన ప్రయాణాలు కూడా భారీగా పెరిగాయి.గతంతో పోలిస్తే ఆక్యుపెన్సీలోనూ భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. ఛార్జీల పెంపు మీద పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న వేళ. విడుదలైన ఇండిగో లాభాలు తక్కువగా ఉండటం ఎందుకు? కారణం ఏమిటి? అన్నది ప్రశ్నలుగా మారాయి.ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికితే ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. దీనికి ముందు ఫలితాల్ని చూస్తే.. 2024-25 మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబరు - డిసెంబరు నికర లాభం 18 శాతం క్షీణించి రూ.2450 కోట్లకు పరిమితమైంది. ప్రధానంగా కరెన్సీ ఆటుపోట్లు లాభాల్ని దెబ్బ తీశాయని చెప్పాలి. గత ఏడాది ఇదే కాలంలో రూ.2998 కోట్లను కంపెనీ ఆర్జించింది. ఇక్కడో ఆసక్తికర అంశాన్ని చెప్పాలి.ఇండిగో మొత్తం ఆదాయం రూ.20,062 కోట్ల నుంచి రూ.22,993 కోట్లకు పెరిగింది. ఇంధన వ్యయాలు తగ్గాయి. ప్రయాణికుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఈ కారణాలతో రూ.3850 కోట్ల లాభం ఆర్జించింది. ఈ మూడు నెలల కాలంలో 3.11 కోట్ల మంది ప్రయాణికుల్ని గమ్యస్థానాలకు చేర్చినట్లుగా పేర్కొంది. కాకుంటే అమెరికా డాలరుతో భారత రూపాయి మారకం విలువ తగ్గటం లాభాల మీద ప్రభావాన్ని చూపింది. నిజానికి కరెన్సీ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకుంటే.. కంపెనీ లాభం రూ.3850 కోట్లకు పెరిగినట్లుగా చెప్పాలి. కరెన్సీ ప్రభావం లాభాల మీద దాదాపు రూ.1400 కోట్ల మేర పడటం గమనార్హం.



# తడ్కల్ చిన్న చెరువు నీరు అన్యాక్రాంతం ఆయకట్ట రైతుల ఆందోళన




**సంగారెడ్డి,కంగ్టి,జనవరి 25 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ చిన్న చెరువు లో మోటర్లు వేసి తన సొంత భూమికి నీటిని సరాపరా చేస్తున్నరని ఆయకట్ట రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయకట్ట రైతులు మాట్లాడుతూ చెరువులో ఆయకట్టుకు సరిపోయే నీరు లేకపోవడంతో నీటిని నిల్వ ఉంచడం జరిగిందని అన్నారు. నిలువ ఉంచిన నీటిని చెరువు పైన ఉన్న రైతు ప్రేమ్ సింగ్,తండ్రి మంగ ల్దీప్,చెరువులో మోటర్ వేసి నీళ్లు కాజేయడం జరుగుతుందని చెరువు కింది ఆయకట్ట రైతులు మండి పడుతున్నారు. నీటిపారుదల శాఖ,రె వెన్యూ శాఖ, అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్లు అన్యాక్రాంతం కాకుండా చూడాలని రైతన్నలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలో మండల ప్రత్యేక అధికారి ఏడిఏ నూతన్ కుమార్, దృష్టికి తీసుకురావడంతో, వెనువెంటనే నీటిపారుదల శాఖ డిఈ విజయభాస్కర్ ను చరవాణిలో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. డిఈ స్పందించి సమస్య స్థలానికి ఏఈఈ రాజును,పంపించారు. సమస్య స్థలానికి చేరుకున్న ఏఈఈ ను పాత్రికేయులు వివరణ కోరగా చిన్న చెరువు నీళ్లు అన్యాక్రాంతం అవుతున్నది వాస్తవమేనని అన్నారు. చెరు వు లో వేసిన మోటర్ ను రెండు రోజుల్లో తీసివేయాలని ప్రేమ్ సింగ్ ను ఆదేశించామన్నారు. రెండు రోజుల్లో చెరువులోని మోటార్ను తొలగించని పక్షంలో చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విరిద్దండి గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం కి హాజరై బహుమతి ప్రధానం చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు




**కౌటాల : జనవరి 25,:**విర్ధండి గ్రామంలో గత 15 రోజులుగా గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. దాదాపుగా 30 జట్లు గ్రామాల నుండి పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్ ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా, క్రీడల వలన అందరికీ వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని భారత రాష్ట్ర సమితి నాయకులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల కన్వీనర్ నాగపూర్ బండు పటేల్, నియోజకవర్గం నాయకులు నవీన్,మండల యూత్ కన్వీనర్ కార్తీక్, సందీప్, ఆనంద్, బాజీరావ్, గ్రామ క్రీడ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నిమ్మ గడ్డి సాగు లాభదాయకం



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,జనవరి 25,** ప్రస్తుత సాంప్రదాయ పంటల కంటే భూసారం తక్కువగా ఉన్న నెలలో నిమ్మ గడ్డి సాగు చేసుకున్నట్లయితే పది సంవత్స రాలపాటు స్థిరమైన ఆదాయం లభిస్తుందని వ్యవసాయ అధికారి కే. తిరుపతిరావు అన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అతి తక్కువ ఆదాయం ఇచ్చే పంటల స్థానంలో నిమ్మగడ్డి సాగును ప్రోత్సహించాలని తెలిపారు రాయి గుడ్డి వలస రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ ఒక క్లస్టర్ పరిధిలో సుమారు 100 ఎకరాల పంటను పండించినట్లయితే నిమ్మ గడ్డి నుంచి నూనె తీసే యంత్రాన్ని ప్రభుత్వం ద్వారా ఉచితంగా రైతాంగానికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ వారు తెలిపారని తెలియజేశారు దీనికిగాను రైతులు ఒక బృందంగా ఏర్పడి నిమ్మ గడ్డి సాగును చేపట్టాలని కోరారు సమావేశంలో సుమారు పదిమంది రైతులు 50 ఎకరాలు సాగు చేయటానికి ముందుకు వచ్చారు ఇతర రైతులతో కూడా మాట్లాడి విస్తీర్ణాన్ని పెంచుతామని నీటి వసతి సౌకర్యం కోసం సబ్సిడీ మీద బోర్లను తీయిం చాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు నిమ్మ గడ్డి సాగుకు ముందుకు వచ్చిన రైతులకు పార్వతీపురం దగ్గరలో ఉన్న నూనె తీసే యంత్రాలను చూపించి సాగులో మెలకువలు తెలియజేయబడతాయని తె లిపారు కాబట్టి గిరిజన రైతులు స్థిరమైన ఆదాయాన్నిచ్చే నిమ్మ గడ్డి సాగుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్ పాల్గొన్నారు.

# శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు హాజరవ్వాలని రాజ్ కుమార్ రెడ్డికి ఆహ్వానం

**దేవాలయ పైకప్పు నిర్మాణానికి సహకరించిన రాజ్ కుమార్ రెడ్డి**
**రాజ్ కుమార్ రెడ్డిని సత్కరించిన ఆలయ నిర్వాహకులు**



**దామరగిద్ద: జనవరి 25,** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్ పల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివలి ంగం, నంది, భ్రమరాంబిక, గణ పతి, జంట నాగులు, నవగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం దేవాలయ నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాల సందర్భంగా జనవరి 31వ తేదీ శుక్రవారం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యం, దీక్షాధారణ, అఖండ దీపారాధన, ఫిబ్రవరి 1వ తేదీ శనివారం ఉదయం గవ్యాంతర పూజలు, వాస్తు పూజ, వాస్తు బలి, మూర్తి హెూమం, మూలమంత్ర హెూమం, రుద్రహెూమం, 2వ తేదీ ఆదివారం ఉదయం గవ్యాంతార పూజలు, పీఠపూజ, రత్నన్యాసం, ఉదయం 11.30 గంటలకు ఉత్తరాభాద్ర నక్షత్రయుక్త మేషలగ్న శుభ ముహూర్తమున యంత్ర ప్రతిష్ఠ, విగ్రహాల ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, ప్రథమ దర్శనం, పండిత సత్కారం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. రాజ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో దేవాలయ నిర్వాహకులు జనార్ధన్, రాములు, రంగయ్య, వై.సంతోష్, రాజు తదితరులు ఉన్నారు.

# పర్ధన్ గూడా ఆదివాసీ బిడ్డ ఎర్మా శేఖర్ను గాయపరిచిన కుంటల మానేపల్లి యువకులు



**కొమరం భీమ్ జిల్లా, బెజ్జూర్ : జనవరి 25,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం లోని అందుగుల గూడా జీపీ లో గల పర్ధన్ గూడా లో పెద్దకర్మ కార్యక్రమం ఉండగా, వివిధ గ్రామాల బంధువులు వచ్చి ఉన్నారు. ఆ కార్యక్రమం జరుగుతుండగా నన్ను అనవసరంగా కుంటల మానేపల్లి గ్రామస్తులు ఒకేసారి వచ్చి నాపై దాడి చేసి గాయపరిచి,. కాళ్ళు చేతులు కట్టి కొట్టగా పండు ఊడి పోయిందని,కొట్టి చంపుతా మంటూ ట్రాక్టర్ తో వచ్చి భయభ్రాంతులకు గురిచేశారని, వీరి వల్ల ప్రాణహాని ఉందని బాధితుడు ఎర్మా శేఖర్ మీడియా కు తెలిపారు. ఇట్టి విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో గ్రామస్తులు సమాచారము అందించారు. ఎర్మా శేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు పోరశెట్టి లక్ష్మణ్, సాయి తేజా, చాకటి అశోక్, నైతం, రాజు, నైతం అరవిందు, ఐదుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు దానిని బాధ్యతగా భావించండి

**–తహసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు**



**విజయనగరం జిల్లా మెంటాడ: జనవరి 25,** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలక పాత్ర అని, ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు దానిని బాధ్యతగా భావించాలని తాసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ శారద ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ స్థితిగతులను మార్చే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందని,18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఓటు అమూల్యమైనది ఓటు హక్కును సద్వినియం చేసుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షకుందాం అనే నినాదంతో విద్యార్థులలో చైతన్యాన్ని తీసుకొచ్చారు. అనంతరం మండల కార్యాలయం నుండి సంతోట వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంఘసంస్కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు సైతం ఓటు హక్కు తెచ్చి పెట్టింది బాబాసాహెబ్ అంబేద్కర్



**కొముర‌ం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 25,** జనవరి 25 జాతీయ ఓటర్ల దినో త్సవం సందర్బంగా భారత దేశ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రజలం దరికి "సమతా సైనిక్ దళ్ " కొమురంభీం జిల్లా అధ్యక్షులు జాడి దిలీప్ కుమార్ శుభాకాంక్ష లుతెలిపారు. ఈ సందర్భంగా జాడీ దిలీప్ కుమార్ మాట్లాడుతూ మీ ఓటు హక్కు అనేది వజ్రయుధం లాంటిది. ఇది జగమెరిగిన సత్యం. ఈ వజ్రయుదాన్ని సాధించి పెట్టింది బాబాసాహెబ్ అంబేద్కర్. ఈ ఓటు హక్కు ను మీరు వినియోగించుకునే పద్ధతి లో ఈ దేశానికి ప్రజలు, ఓటరు లు ఈ దేశానికి యజమానులు. కాబట్టి మీ ఓటు హక్కు ను డబ్బులకు, మధ్యానికి అమ్ముకోకుండా, ఏలాంటి ప్రలోబలకు లోనవ్వకుండా మీ అమూల్యమైన, పవిత్రమైన ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి."మీరు వేసే ఓటు ద్వారా ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులు, అనేక రకాల అవినీతికి, అక్రమాలకు పాల్పడుతూ ఈ దేశ సంపాదను కోళ్లగొడుతూ,వాళ్ళ శ్రేయస్సు కోసం, స్వప్రయోజనం కోసం అమాయక ప్రజలను మోసం చేస్తూ, హింసిస్తు, బాధపెడుతూ,కొన్ని వేల, లక్షల, కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. కానీ మనం, ఈ వ్యవస్థ ఏమి చేయలేకపోతున్నది. "మనం ఓటు వేసినందుకు వాళ్లు అనేక సౌకర్యాలు పొందుతున్నటువంటి పాలకులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, వారి చెంచాగాళ్ళు" ప్రజల చేత ఎన్నికైన తరువాత ప్రజలకు మేలు చేసేది పోయి ప్రజలను వేల కోట్లకు అప్పుల పాలు చేస్తున్నారు. కారణం...? మనం ముక్కకు, చుక్కకు, డబ్బుకు దాసోహమై అనేక ప్రలోబాలకు లోనై మనం మన వజ్రయుధం లాంటి ఓటు ను అమ్ముకుంటున్నాం కాబట్టి.. అవినీతిపరులు, నేర చరిత గల రౌడీలుసైతం రాజ్యమేళుతున్నారు. అందుకే నేటి యువత ఆలోచించాలి, నేడు వివిధ రాజకీయ పార్టీలు సైతం ఆహ్వానిస్తున్నాయి, యువత సామాజిక స్పృహ తో నడుంబిగించి రాజకీయాల్లో రాణించాలి. జ్యోతిబా పూలే, ఛత్రపతి శివాజీ, షాహు మహారాజ్, డా. బి ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తి తో వారి కళలను సాకారం చేయాలి. ఆనాడు భారత రాజ్యంగా నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ వారితో పోరాడి కుల, మత, వర్గ, వర్ణ విభేదాలకు తావు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కును కల్పించి, సమాన హక్కు, ఒక ఓటు, ఒక విలువ అని తెలిపారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అడ్వకేట్ విద్యాసాగర్



**చెన్నారావుపేట:25 జనవరి**
సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్ శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ:1950 జనవరి 25న భారత్ ఎన్నికల సంఘం స్థాపించిన సందర్భంగా ప్రతి ఏడు జనవరి 25న 2011 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం భారతదేశంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన భారతదేశ పౌరులందరికీ కుల, మత, లింగ, పేద, ధనిక, ప్రాంత, వివక్షత తేడా లేకుండా ఓటు హక్కును కల్పిస్తూ ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తుందని, నూతన ఓటర్లను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరిని ఓటింగ్ శాతం పెంచేలా ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల్లో పాల్గొని 100% ఓటింగ్ చేసి మీ అభిప్రాయాలను ప్రభుత్వ నిర్మాణంలో వ్యక్తపరచాలని, ఒక్క ఓటు సైతం ఫలితాలను మార్చే సందర్భాలు ఉన్నాయని, ఓటుకు నోటు తీసుకొని ఓటు వేయడం ద్వారా ఎన్నుకున్న నాయకుడు అవినీతిపరుడై అవినీతి ప్రభుత్వంగా మారుస్తాడని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# గుర్రంపోడు మండల్ కేంద్రం లోధర్మ సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం



**గుర్రంపోడు : జనవరి 25** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల ధర్మసమాజ్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. రజనవరి 26న నల్గొండ జిల్లాలో భారత రాజ్యాంగ రథయాత్ర గురించి మాట్లాడుకోవడం జరిగింది. అలాగే ఈనెల 30వ తేదీన మండలంలో జరిగే మండల సమీక్ష సమావేశం గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహేష్ మహారాజ్, కో - కన్వీనర్ బిక్షం మహారాజ్, మండల కమిటీ బాధ్యులు యాదగిరి మహారాజ్ రాజు యాదవ్, నాగరాజు మహారాజ్, మండల కమిటీ సభ్యులు సైదుల్ మహారాజ్, జూనూతల గ్రామ అధ్యక్షులు శంకర్ మహరాజ్,ప్రేమ్ మహారాజ్ పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ! అందరికీ శుభం భూయాత్



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,జనవరి 25,**సాలూరు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు,సమాజ సేవకులు సాలూరు మాహా దాత అయినటువంటి ఇందు పూరి నారాయణరావు, జయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి ఆప్తమిత్రులు శ్రేయోభిలాషులు సహకారంతో శనివారం గవర్నమెంట్ హాస్పిటల్ లో 50 మంది పేషెంట్స్ సహాయకులకు భోజనం ఏర్పాట్లు చేశారు.

# చెన్నారావుపేట మండల కేంద్రం శివారులో రెండు ద్విచక్ర వాహనాలు డి

**–ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు తీవ్రంగా గాయాలు**





**చెన్నారావుపేట:25 జనవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రం శివారులోనీ జయముకి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు అతివేగంగా ఢీకొనడ ంతో ఇద్దరు వాహనదారులకు గాయాలు. వివరాల్లోకి వెళితే నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై శనివారం సాయంత్రం ఇటుకలపల్లి గ్రామానికి చెందిన జాలిగం రంజిత్ (25సం) మరో గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి (49 సం) ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తులను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సహాయంతో తరలించారు అనంతరం తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. ఈ ఘటనపై చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు మరియు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# సూర్ స్వచ్ఛంద సంస్థ పోస్టర్లను ఆవిష్కరించిన బాలల సంరక్షణ జిల్లా అధికారి బూర్ల మహేష్

**ఆసిఫాబాద్:జనవరి 25,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్ కార్యాలయంలో సూర్ స్వచ్ఛంద సంస్థ పోస్టర్లను జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ చేతులమీదుగా ఆవిష్కరించారు. జిల్లా లోని ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు,బాలాల అక్రమ రవాణాపై షూర్ ఎన్జీవో ప్రతినిధులకు అవగాహన కల్పించిన అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా చేయడంలో ఎన్జీవోల పాత్ర స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఐలయ్య మృతిపట్ల కూనంనేని సంతాపం
## నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 25 :**కొత్తగూడెం సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర నాయకులు, సుజాతనగర్ మండలానికి చెందిన కాసాని ఐలయ్య మృతిపట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపాన్ని ప్రకటించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తల సందర్శనార్ధం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఉంచిన ఐలయ్య మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసాని ఐలయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు నేత అని, కొత్తగూడెం ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారని, ప్రజలను పోరాటాలవైపు నడిపించారన్నారు. అయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద భారీ ధర్నా

**గూడూరు హరికుమారి ని కఠినంగా శిక్షించి రిమాండ్ కు పంపాలి**
**నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 25 :**సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ప్రెసిడెంట్ మంజుష సఫిల్ గూడ, సీతారాం నగర్, ఆర్తి ఎన్క్లేవ్ లో నివాసం ఉంటున్న గూడూరు హరికుమారి, అదే ఆర్తి ఎన్ క్లేవ్ లో నివాసం ఉంటున్న మంజుష గారిని దళిత మహిళ కావడంతో కులం పేరుతో దూషిస్తూ, మానసికంగా వేధిస్తున్నది
గూడూరు హరి కుమారి పై గతంలో నేరేడ్మట్ పోలీస్ స్టేషన్లో సిఐ ఆ పరిధిలో గల ఏసిపి వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. వారు ఎస్సీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ , బైండోవర్ చేసినప్పటికీ, మూడు ఎఫ్ఐఆర్ కేసులు, పిటీ కేసులు పెట్టినప్పటికీ ఆమెలో మార్పు రాకపోగా మా నేషనల్ ప్రెసిడెంట్ మంజూష గారిని ఈ మధ్యనే చంపాలని ప్రయత్నం చేయడం కూడా జరిగింది. కరెంటు పాస్ చేసి చంపాలని ప్రయత్నం చేయడం, దారిలో వేడి నీళ్లు పోయడం, సర్ఫు నీళ్లు పోయడం, అడ్డంగా నుంచుని కొట్టడం, తిట్టడం, భయంకరంగా కులం పేరుతో దూషిస్తూ చిత్రహింసలకు గురి చేయడంతో మా నేషనల్ ప్రెసిడెంట్ మంజూష ప్రాణ భయంతో వణికి పోతున్నారు కావున పోలీస్ డిపార్ట్మెంట్, రాష్ట్ర సీఎం, మంత్రులు, జడ్జి జిహెచ్ఎంసి అధికారులు స్పందించి, ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు స్పందించి ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం గూడూరు హరి కుమారిని తక్షణమే పోలీస్ డిపార్ట్మెంట్ స్పందించి, కస్టడీలోకి తీసుకొని, రిమాండ్కు పంపించి కంచర్ల మంజూష గారికి న్యాయం చేయగలరని కోరుచున్నానుఈ కార్యక్రమంలో సింగరాజు శ్యామల, భోగినేని వరలక్ష్మి, బత్తుల సుజాత, వేముల స్వరూప, మైల సురేఖ, యాసమ్ ఈశ్వరమ్మ, నాగ బత్తుల మంగాదేవి, కొత్తపల్లి శారదా, గైని లక్ష్మీబాయి, దమ్మక్క, రాజేశ్వరి, లక్ష్మీ, రేఖ, రేణుక, శ్రీలత, స్నేహ, శిరోమణి, నిర్మల, నాగమణి, పద్మ, రాధా, మిరియాల నాగమణి, సుజాత, రాణి, లక్కోజు వెంకటలక్ష్మి, సంధ్యా , పూనేం సీతక్క, శాంత కుమారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ కు స్పెషల్ అవార్డ్
## గవర్నర్ చేతులమీదుగా అవార్డు స్వీకరణ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 25 :**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ స్పెషల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన 15వ నేషనల్ ఓటర్ల దినోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిఓ రాహుల్ అవార్డు స్వీకరించారు. 2024 పార్లమెంట్ ఎన్ని కల సందర్భంలో బెల్లంపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బి.రా హుల్ ఐఏఎస్ విజయవంతంగా నిర్వహించిన విధులకు గాను
ఈ ప్రత్యేక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రత్యేక అవార్డును అందుకున్న భద్రా చలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ఐటీడీఏ అధికారులు, సిబ్బంది ప్రత్యే కంగా అభినందించారు. గిరిజన అభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్న పిఓ రాహుల్ ఐఏఎస్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది

## తాటిపల్లి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు 70 వేల రూపాయల నూతన దుస్తుల పంపిణీ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25 :**చుంచుపల్లి మండలం పెనగడప పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నూతన వస్త్రాల పంపిణీ తాటిపల్లి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తాటిపల్లి సేవ ట్రస్ట్ అధ్యక్షుడు తాటి పల్లి శంకర్ బాబు మాట్లాడుతూ తాను తండ్రి స్థాపించిన ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు వెయ్యి మందికి వస్త్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో వాష్ రూంలు నిర్మాణం కోసం 15 వేల నగదు కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యా దానం మిన్న అని, పేద విద్యార్థులకు చదుకు సహాయం చేస్తున్న తాటిపల్లి సేవ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థినులకు 60 మందికి నూతన వస్త్రాలతో పాటు వాష్ రూమ్ ల బాగు చేయడానికి నేను సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శంకర్, కరీం శాంతి శ్రీ, సరస్వతి, శ్రీనివాస్, బాలు, ప్రేమ్ కుమార్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ట్రాఫిక్ ఏఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన శంకర్
## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 25 :**భద్రాచలం టౌన్ స్టేషన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల లో ఎన్నో సేవలు అందించారు ఇంకా మరెన్నో సేవలు అందించాలని మేము ఆశిస్తూ మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ భద్రాచలంలో మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షి స్తున్నాము భద్రాచలం ట్రాఫిక్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మాదిగ మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ వారితోపాటు ఎమ్మార్పీఎస్ ఎ న్ఎస్పి నాయకులు మహిళా నాయకులు ఏ ఎస్ ఐ శంకర్ ని కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యావని, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క , ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కారుమంచి సతీష్ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి తిప్పనపల్లి సమతా , మిరియాల రమాదేవి సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు, కనుకు శ్రీనివాస్ , తోకల దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## రామవరం, మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జనవరి 25 :**కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న అధ్యక్షత 15వ "జాతీయ ఓటర్ల దినోత్సవం" నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం యావత్ దేశ పౌరుల బాధ్యతని ఆనాడు భారత రాజ్యాంగంలో అంబేద్కర్ ఆర్టికల్ 326 పొందుపరిచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు కి ఓటు హక్కు ఉండాలని ఎంతో తపించి రచించారని,ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు మంచి నాయకున్ని ఎన్నుకొని తద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2011, జనవరి 25 నుండి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా నాయకులు దప్పు కుమార్, కొత్తూరు మదనయ్య, మాటేటి అంజయ్య, ఆవునూరి సంజీవరావు, ఇండ్ గపల్లి శంకర్, మద్దికుంట గణేష్, కే. వాసు, అన్నవరం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం నిర్వాహకులను అభినందించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25 :**పాల్వంచ రక్తదానం ప్రాణదానంతో సమానమని డీసీఎంస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచ పట్టణం అంబేద్కర్ సెంటర్ లో ఉలవపుడి వెంకట్ గౌతమ్ ఆధ్వర్యంలో రిలయన్స్ స్మార్ట్ బజార్ పాల్వంచ మేనేజర్ పెద్దపెల్లి మహేష్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కొత్వాల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 100 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరు మరో పదిమందికి రక్తదాన ఆవశ్యకతను తెలియచేయాలన్నారు.

## ఏఎంసి చైర్మన్ ను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 24:** కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డివాళ్ళ నానమ్మ ఇటీవల మృతిచెందగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు మండలంలోని ఐలాపూర్ గ్రామంలో మృతురాలి స్వగృహంలో అంజిరెడ్డి ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట పన్నా ల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
కొంతం రాజం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నక్క సుధీర్ సింగిల్ విండో చైర్మన్ సాయి రెడ్డి వైస్ చైర్మన్ శశింధర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## సుజుకి ఫౌండర్ సుజుకి సహా ఏడుగురికి పద్మ పురస్కారాలు..!



**జపాన్ :**భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కా రాలు ప్రకటించింది. వాటి లో ఎనిమిది మంది పారిశ్రామిక వేత్తలు, బ్యాంకింగ్ నిపుణులకు పద్మ పురస్కారాలు అందిస్తామని తెలిపింది. జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ సుజుకి వ్యవస్థాపకులు ఒసాము సుజుకి (మరణానంతరం)కి పద్మ విభూషణ్ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది.తమిళనాడుకు చెందిన టెక్స్‌టైల్ పారిశ్రామికవేత్త- దాత నల్లి కుప్పుస్వామి శెట్టి, గుజరాత్‌కు చెందిన పంకజ్ పటేల్‌లకు పద్మ భూషణ్ పురస్కారాలు ప్రకటించింది. ఇక ఎస్బీఐ మాజీ చైర్‌పర్సన్ అరుంధతి భట్టాచార్య, పంజాబ్‌కు చెందిన ఓంకార్ సింగ్ పాహ్వా, పవన్ గోయెంకా, ఆర్జీ చంద్రమోగన్, సల్లి హెూల్కర్‌లకు పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది.

## గోరు చిక్కుడును లైట్ తీసుకోకండి.. వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



మనం రోజూ అనేక కూరగాయలను తింటుంటాం. మాంసాహారం కన్నా శాకా హారం తింటేనే ఎక్కువ కాలం జీవిం చవ చ్చని సైంటిస్టుల అధ్యయనాలు సైతం చెబు తున్నాయి. అందుకనే చాలా మంది మాం సాహారం వదిలి శాకాహారులుగా మారిపో తున్నారు. అయితే మనకు అందుబాటులో ఉన్న కూరగాయలను తింటే భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే కొన్ని రకాల కూరగాయలను చాలా మంది చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంటారు. వాస్తవానికి అలాంటి కూరగాయల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి కూరగాయల్లో గోరు చిక్కుడు కూడా ఒకటి. వీటిని ప్రాంతాలను బట్టి రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. అయితే గోరు చిక్కుడు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. గోరు చిక్కుడును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు.పోషణ, శక్తి..గోరుచిక్కుడులో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. క్యాలరీలు కూడా తక్కువగానే లభిస్తాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. తరచూ గోరు చిక్కుడును ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. గోరు చిక్కుడులో ప్రోటీన్లు, కొవ్వు, క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు ఎ, సి, కె సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. గోరు చిక్కుడును తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. దీంతో పోషకాహార లోపం తలెత్తకుండా ఉంటుంది.రక్తం గడ్డ కట్టదు..రక్తంలో చిక్కదనం పెరిగితే రక్తనాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. ఈ పరిస్థితిని డీప్ వీన్ త్రాంబోసిస్ (డీవీటీ) అంటారు. అయితే ఈ సమస్య ఉన్నవారికి గుండె పోటు వచ్చే చాన్స్ ఎక్కువగా ఉంటుంది. కానీ గోరు చిక్కుడును ఆహారంలో భాగం చేసుకుంటే ఔషధంలా పనిచేస్తుంది. ఇది రక్తం పలుచగా అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే రక్త నాళాల్లోని కొవ్వును కరిగించడంలోనూ గోరు చిక్కుడు అద్భుతంగా పనిచేస్తుంది. కనుక వీటిని తరచూ తింటుండాలి. ఇక వీటిని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ సుఖ విరేచనం అవుతుంది.

## రోజూ వీటిని నాలుగు తినండి చాలు.. మీకు అసలు గుండె పోటు రాదు..



మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ లభిస్తుంటాయి. వాటిల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కానీ చాలా వరకు అలాంటి డ్రై ఫ్రూట్స్ గురించి చాలా మందికి తెలియదు. వాస్తవానికి అలాంటి డ్రై ఫ్రూట్స్ మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. వాటిని తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాంటి వాటిలో యాప్రికాట్స్ కూడా ఒకటి. ఇవి పండ్లుగానే కాక మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. యాప్రికాట్స్‌ను ఎక్కువగా పండ్ల స్టాల్స్‌లో, సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. ఇవి నారింజ రంగులో ఉంటాయి. రుచి పుల్లగా, తియ్యగా ఉంటుంది. అయితే ఈ యాప్రికాట్స్ మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కనీసం నాలుగు యాప్రికాట్స్‌ను తింటే చాలు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కంటిచూపు, చర్మ సంరక్షణకు..యాప్రికాట్స్‌లో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కళ్లకు తేమను అందిస్తుంది. దీంతో కళ్లు పొడిబారడం, దురదలు పెట్టడం తగ్గుతుంది. కంప్యూటర్ల ఎదుట ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారికి సహజంగానే ఈ సమస్యలు వస్తుంటాయి. కనుక వారు ఈ పండ్లను తింటే కళ్లు పొడి బారడాన్ని తగ్గించుకోవచ్చు. దీంతోపాటు కళ్లలో ఉండే మంట తగ్గిపోతుంది. అలాగే ఈ పండ్లను తినడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రేచీకటి తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకోవచ్చు. యాప్రికాట్స్‌లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మ కణాలను రక్షిస్తాయి. విటమిన్ సి వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.జీర్ణ వ్యవస్థ పనితీరుకు..యాప్రికాట్స్‌లో సాల్యుబుల్, ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ రెండూ ఉంటాయి. ఇవి మలాన్ని మెత్తగా చేస్తాయి. దీంతో మలబద్దకం ఉండదు. రోజూ సుఖ విరేచనం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటివి ఉండవు. యాప్రికాట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపుల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి.

## రిపబ్లిక్ డే డిస్కౌంట్.. రిలయన్స్ డిజిటల్‌లో రూ.67,499లకే మోటరోలా రేజర్ 50 అల్ట్రా..!



**న్యూఢిల్లీ,**గతేడాది మోటరోలా తన మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్‌ను గతేడాది భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ నేపథ్యంలో విక్రయాలను ప్రోత్సహించడానికి వీలుగా ఈ మోటరోలా ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్ ధరపై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. 12జీబీ ర్యామ్‌తోపాటు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్3 ప్రాసెసర్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 అల్ట్రా లాంచింగ్ ధర రూ.99,999. కాగా, ఇప్పుడు రూ.79,999లకే సొంతం చేసుకోవచ్చు.50-మెగా పిక్సెల్ డ్యుయల్ ఔటర్ కెమెరా, 32-మెగా పిక్సెల్ ఇన్నర్ కెమెరా సెటప్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్‌ను రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో కొనుగోలు చేస్తే రూ.10 వేల డిస్కౌంట్ అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్ ఇండియా సేల్ ఈ నెల 26తో ముగుస్తుంది. దీంతోపాటు రూ.6,999 విలువ గల మోటో బడ్స్ ం కూడా అందిస్తోంది. ఈ ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంక్, బీవోబీ కార్డ్, ఫెడరల్ బ్యాంకు కార్డులపై రూ.2,500 వరకూ డిస్కౌంట్‌తో మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ రూ.67,499లకు సొంతం చేసుకోవచ్చు.మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ గతేడాది జూలైలో ఆవిష్కరించారు. క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్‌గా అందుబాటులో ఉంది. ఈ ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం (1080ఐ2640 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ఇన్నర్ డిస్‌ప్లే విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 4- అంగుళాల కవర్ డిస్‌ప్లే (1080ఐ1272 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ప్యానెల్ విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది.మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 2ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. ఈ కెమెరాలు ఫోల్డబుల్ ఔట్‌సైడ్‌గా నిలుస్తాయి. 32-మెగా పిక్సెల్ కెమెరా ఇన్‌సైడ్ ఉంటుంది. ఈ ఫోన్ 5జీ, 4జీ ఎల్‌టీఈ, వై-ఫై 6ఈ, బ్లూటూత్ జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ కనెక్టివిటీ, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్, 15వాట్ల వైర్‌లెస్ చార్జింగ్, 5వాట్ల రివర్స్ వైర్‌లెస్ చార్జింగ్ మద్దతుతో 4,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

# కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్




**అమీన్పూర్ :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని భవానిపురం వెంకటరమణ కాలనీ లో సహా గర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన సంస్థకు అభినందనలు తెలిపారు. భవానిపురం పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు నవనీత జగదీష్, కొల్లూరి మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**వేములవాడ** శనివారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు , సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చటించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు రమేష్, మారుతి, పృథ్వీందర్ గౌడ్, అంజయ్య, అశోక్, ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు...

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 50 విలువైన క్రీడ దుస్తులు పంపిణి



**వేములవాడ** వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎన్నారై కి చెందిన ఓర్లాండో కు చెందిన పులిజాల శ్రవణ్ కుమార్ యాభై వేల విలువైన క్రీడల దుస్తులు, పెంట రెడ్డి ప్రశాంత్ రెడ్డ ముప్పై వేల విలువైన షుస్ లు ,ఈగ అరుణ్ భావన ,వేముల వినీల్ అనుష ,మీనాక్షి శ్రీకాంత్ మిగితా దాతలు వాటర్ బాటిల్స్ విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భన్నాజీ 5వార్డ్ కౌన్సిలర్ జడల లక్ష్మి శ్రీనివాస్ 6వార్డ్ కౌన్సిలర్ నీలం కల్యాణి శేఖర్ , ప్రధానోపాధ్యాయురాలు వత్సల ఉపాధ్యాయురాలు ఉమాదేవి, జ్యోతి, రజిత,వినయ్ కుమార్, కమలాకర్ రెడ్డి, ,శైలజ సి ఆర్ పి శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# వట్టెంల గ్రామంలో కోతుల బెడద

**మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ సహకారంతో రెండు కొండెంగలు ఏర్పాటు**



**వేములవాడ:**
వేములవాడ రూరల్ మండలం వట్టెంలా గ్రామంలో గ్రామ ప్రజలు కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కోతులు దాడి చేసి ఇళ్ళను ధ్వంసం చేస్తున్నాయని, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని గ్రామస్తులు స్థానిక మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి గ్రామంలో కి కొండముచ్చులను తీసుకువచ్చి, వాటి రక్షణ కోసం ఒకరిని నియమించారు. దీంతో గ్రామ ప్రజలు రంగు వెంకటేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.?

# తెల్లాపూర్ నైబర్వుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు




**పటాన్ చేరు :**
తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెల్లాపూర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా క్రీడా పోటీల నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను తెల్లాపూర్ నైబర్వుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో 77 కాలనీకి చెందిన సుమారు 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిఏటా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నమని తెలిపారు. కాలనీ వాసుల మధ్య స్నేహపూరిత వాతావరణం పెంపొందిం చేందుకు ఈ క్రీడా పోటీలో ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. అదేవిధంగా క్రీడలు ఆడడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. అందుకోసం నిత్యం మనకు నచ్చిన క్రీడకు గంటసేపు సమయాన్ని కేటాయించడం వలన మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. నైబర్ వుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ సమస్యలను ఉద్యమం ద్వారా పరిష్కరించుకోవడం తో పాటు సామాజిక సేవలో సైతం ముందున్నామని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్, త్రో బాల్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్ తో పాటు అనేక పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



# సమిష్టి కృషితో ఆదర్శ మున్సిపాలిటీగా అమీన్పూర్

**పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకం కావాలి..**
**అమీన్పూర్ పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్..**

**అమీన్పూర్ :** మున్సిపల్ పాలకవర్గం నిరంతర కృషి.. ప్రజల భాగస్వామ్యంతో అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న అమీన్పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ శరవేగంగా విస్తరించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని తెలిపారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు.. మున్సిపల్ పరిధిలో 80% పైగా అభివృద్ధి చేశామని పాలకవర్గ






సభ్యులు తెలియజేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదవులు ఉన్న లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమయం వచ్చినప్పుడు ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలక వర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్లలిజిల్లాలో రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ లపై నిరంతర పర్యవేక్షణ

**ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు.**
**పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**వేములవాడ :**
సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు , సస్పెక్ట్స్ గా ఉన్న వారికి శనివారం కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీకాంత్,రమాకాంత్, గణేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు...



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రెండు అంగన్వాడి కేంద్రాల్లో దొంగతనం

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.. చోరీపై పలు అనుమానాలు**





**వేములవాడ** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లిలో ఉన్నటువంటి రెండు అంగన్వాడి కేంద్రాల్లో దొంగతనం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 1, 2లలో చోరి జరిగినట్లు టీచర్లు అరుణ, లక్ష్మీ నరసవ్వ పట్టణ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే అంగన్వాడి కేంద్రాల్లోని నిత్యవసర వస్తువులు పప్పులు, నూనె ప్యాకెట్లు, సిలిండర్, తదితర వాటిని ఎత్తుకు వెళ్లారని వారు పేర్కొన్నారు. అయితే ఈ దొంగతనంపై పలు అనుమానాలు తావిస్తున్నాయి. అంగన్వాడి కేంద్రాలకు ఉన్నటువం టి తాళాలు పగలగొట్టకుండానే తాళం చెవితో డోరు లాక్ తీసి సామాన్లు ఎత్తుకు వెళ్లడంతో స్థాని కుల్లో పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. చోరీ చేసిన తర్వాత నిందితులు మళ్లీ డోర్ తలుపులు మూసి తాళం వేసి వెళ్లారని తెలిపారు. అయితే ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## వేములవాడలో దాతల సహకారంతో 1373 రోజులుగా నిర్విఘ్నంగా అన్నదాన కార్యక్రమం



**వేములవాడ** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక వెయ్యి 373 రోజులుగా అన్నదాన కార్యక్రమం కార్యక్రమం కొనసాగుతుంది అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న మరియూ భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జీ తెలుగు న్యూస్ చానల్ 3వ. వార్షికోత్సవం సందర్భంగా చీఫ్ ఎడిటర్ భారత్ కుమార్, కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లి సిద్దార్థ మాన్యశ్రీ దంపతులు, మద్దూరి వత్సల, ప్రధానోపాధ్యా యులు, ప్రాథమికొన్నత పాఠశాల నాంపల్లి, జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు అనీషా, వీరి కుమారులు శ్రీహర్ష, సాయికృష్ణ గార్లు ఉన్నారని పేదల అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్టు ఫోన్ నం 92469 39388 ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు, ప్రతాప పొలాస రాజేందర్,సగ్గు రాహుల్, బండి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టెంల గ్రామంలో ఎరువుల గోదాం ప్రారంభించిన ప్రభుత్వ విప్



**వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం వట్టేముల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవాడ వారి అద్వర్యంలో 24 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం ను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, సింగల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు..

## వేములవాడ మండలం శాత్రాజు పల్లిలో 57 లక్షలతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రభుత్వ విప్

**1కోటి 54 లక్షలతో సెమీ అర్బన్ ఆసుపత్రికి సన్నాహాలు**



**వేములవాడ:** వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజు పల్లి లో మరికొద్ది రోజుల్లోనే ఒక కోటి 54 లక్షల రూపాయలతో సెమీ అర్బన్ ఆస్పత్రి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం శాత్రాజు పల్లి లో 57 లక్షల రూపాయలతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా 36 లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠధామం ప్రారంభించారు. అనంతరం 15 లక్షలతో బస్టాండ్ సుందరీ కరణ, ఆరు లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రోజు, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేష్, స్థానిక కౌన్సిలర్లు సంఘ హనుమవ్వ, జయ – సలీమ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**వేములవాడ**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును ఉం వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,సి.ఐ మధుకర్,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత





**– రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం ప్రతిజ్ఞ చేసిన ఉద్యోగులు, సిబ్బంది**






**వేములవాడ:** ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఉద్యోగులు భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని వివరించారు.

**విద్యార్థులకు బహుమతులు**
జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పలు విద్యా సంస్థల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు కలెక్టర్, అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. వ్యాస రచన పోటీల్లో ఈ చైతన్య, కే నికిత, జీ హరిక, సీహెచ్ రోహిత్, సాయి కృష్ణ, కే రాం చరణ్, ఈ ప్రేమ్ కుమార్ విజేతలుగా నిలువగా, బహుమతులు అందజేసి, అభినందించారు.

**సీనియర్ ఓటర్లకు సన్మానం**
ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న ఎలగందుల బుచ్చయ్య, రదేంశ్ భారతి, అలాగే ట్రాన్స్ జెండర్ కౌసల్యను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శాలువాతో సన్మానించారు.

**నూతన ఓటర్లకు కార్డుల అందజేత**
నూతనంగా ఓటరు గా నమోదు అయిన సుద్దాల హర్షవర్ధన్, సుంకనపల్లి స్వాతి, జక్కని ధనుష్, దూడం అఖిల, తోట ప్రసన్నాంభిక కు నూతన ఎపిక్ కార్డులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు.కార్యక్రమాల్లో జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సిరిసిల్లలో ర్యాలీ**
జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా



కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, తహసిల్దార్ ఉమారాణి, అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యమైనది నా గణతంత్ర భవ్య భారతం..!

**(26 జనవరి "76వ భారత ? గణతంత్ర దినోత్సవం" శుభ సందర్భంగా)**

పవిత్ర ప్రయాగ్‌రాజ్ 'అమృత'జలాల్లో 'హిందూ'స్థానం మహా కుంభమేళా వేళ పుణ్య స్నానాలు చేస్తున్నది. తెలిసీతెలియక చేసిన పాపాలను త్రివేణి సంగమంలో కడిగేసుకొని, రానున్న రోజుల్లో ఎంచుకున్న ఉన్నత లక్ష్యాలను ఛేదిస్తూ గణతంత్ర భారతమాతకు సుస్థిరాభివృద్ధి సుగంధ మాలలు వేయాలని దేశ ప్రజలు తీర్మానించుకుంటున్న వేళ దేశ ప్రజలు ఘనంగా 76వ గణతంత్ర ఉత్సవాలను జరుపుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నారు. తీవ్రమైన పోరాటం చేసిన తర్వాత 15 ఆగష్టు 1947న సగర్వంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ, గత 78 ఏండ్లుగా ప్రగతి ప్లాన్ నడుస్తూ 2047లో 100వ శతాబ్ది స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి, ఆ రోజుకు మన దేశాన్ని 'వికసిత్ భారత్'గా ప్రపంచ దేశాల ముందు నిలపడానికి కృషి చేస్తున్న శుభ గడియలివి. భారత దేశ అత్యున్నత పాలకులను ప్రజలు ఎన్నుకుంటారని, అనువంశిక పాలన కాదని స్పష్టం చేయడమే 'గణతంత్ర' పద భావం. 15 ఆగష్టు 1947 నుంచి 26 జనవరి 1950 వరకు దేశాన్ని 'డొమినియన్ ఆఫ్ ఇండియా లేదా యూనియన్ ఆఫ్ ఇండియా"గా పిలువడం జరుగగా, రాజ్యాంగం ప్రకారం 'ఇండియా'తో పాటు 'భారత్' అనే పేరుతో ప్రేమగా పిలవడం జరుగుతున్నది.

**రాజ్యాంగ రచన, ఆమోదం, అమలు:**

స్వాతంత్ర్యం పొందిన తర్వాత డా: బి ఆర్ అంబేడ్కర్ నాయకత్వాన దాదాపు మూడు సంవత్సరాల (2 ఏండ్లు, 11 నెలలు, 17 రోజులు) సమయం తీసుకొని రచించిన మనదైన పరమ పవిత్ర రాజ్యాంగాన్ని 04 నవంబర్ 1949న జాతీయ అసెంబ్లీకి సమర్పించగా, 26 నవంబర్ 1949లో నాటి రాజ్యాంగ సభ ఆమోదించగా, అమలులోకి తెచ్చుకున్న పవిత్ర సందర్భం 26 జనవరి 1950 అని మనకు తెలుసు. అంతే కాకుండా 26 జనవరి 1930న భారత జాతీయ కాంగ్రెస్ ప్రకటించిన "పూర్ణ స్వరాజ్య దినం"కు గుర్తుగా మనం ప్రతి ఏట 26 జనవరిన "గణతంత్ర దినోత్సవం" నిర్వహించుకుంటున్నాం. భారత రాజ్యాంగ కల్పించిన మౌళిక సూత్రాలు సమన్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం లాంటి అంశాలను గుర్తు చేసుకుంటూ ఈ ఉత్సవాలను అత్యంత దేశభక్తితో నిర్వహించుకోవడం కొనసాగుతున్నది. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా డా బి ఆర్ అంబేద్కర్ సేవలందించగా సభ్యులుగా అల్లాడి కృష్ణస్వామి అయ్యంగార్, గోపాలస్వామి అయ్యంగార్, కె ఎం మున్షీ, సయ్యద్? మహమ్మద్? షాదుల్లా, బి ఎల్ మిట్టర్/ఎన్ మాధవరావు, టి టి కృష్ణమాచారి, ఎం అనంతశయనం అయ్యంగార్ లాంటి విద్యావంతులు, మేధావులతో పాటు 299 మంది తమ విశిష్ట సేవలు అందించారు.

**సాధించింది పిరికెడు - సాధించాల్సింది దోసెడు:**

స్వతంత్ర భారతం గత 78 ఏండ్లుగా సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ, అధిగమించవలసిన సవాళ్లను ఎదిరించడానికి సిద్ధం అవుతూ, మనం వ్యక్తులుగా ఎదుగుతూ, కుటుంబ సంక్షేమాన్ని సాధిస్తూ, దేశాభివృద్ధికి మన వంతు కర్తవ్యాలను నిర్వహిస్తూ, భవిష్యత్తులో భారతాన్ని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరిచడానికి కంకణబద్దులం కావలసిన సందర్భం, ఉత్తమ తీర్మానాలు చేసుకోవలసిన వేదికగా 26 జనవరి 2025 వేడుకలు నిలవాలి. దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలు జరుపుకోవడానికి సిద్ధం అవుతున్న వేళ భారతాన్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగం, పేదరికం, అధిక జనాభా, ఆర్థిక సామాజిక లింగ అసమానతలు, అవిద్య – యువతలో నైపుణ్యాల కొరత, బాలకార్మిక దురాచారం, మహిళలపై హింస, ప్రజారోగ్యం పడకేయడం, కాలుష్య మేఘాలు కమ్మడం, వాతావరణ ప్రతికూల మార్పుల ప్రభావం, అవినీతి అక్రమాల చెదలు లాంటి సవాళ్లను అధిగమించడానికి ప్రమాణం చేయవలసిన వేదిక మన గణతంత్ర దినోత్సవం.

**భారత గణతంత్ర దినోత్సవం-2025 ఇతివృత్తం :**

స్వాతంత్ర్య భారతంలో దేశభక్తి, స్ఫూర్తికి సూచిక మన గణతంత్ర దినోత్సవం. భారత గణతంత్ర దినోత్సవం-2025 ఇతివృత్తంగా "స్వర్ణ భారతం : వారసత్వం మరియు వికాసం" అనబడే అంశాన్ని తీసుకోవడం విశేషం. దేశవ్యాప్తంగా భారతీయులు జరుపుకునే అతి కొన్ని వేడుకల్లో లేదా పండుగల్లో గణతంత్ర దినోత్సవం ఒకటి. న్యూఢిల్లీ 'కర్తవ్య పథ్' మైదానంలో నిర్వహించే 2025 గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షులు 'ప్రభొవో సుబియాంటో' హాజరు అవుతారు. దీనిని ఒక పవిత్ర పర్వదినం వలె జరుపుకోవడం, జాతీయ పతాకాన్ని ఎగురవేయడం, జాతీయ గీతాలాపనలు చేయడం, మిఠాయిలు పంచుకోవడం లాంటివి ఊరు వాడలు, విద్యాలయాలు, కార్యాలయాలు, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు, ఎన్‌జిఓలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున జరుపుకుంటాయి. ప్రధాన ఉత్సవ కార్యక్రమం న్యూఢిల్లీలో ఇండియా గేట్ వద్ద రాష్ట్రపతి జెండా ఎగరేయడంతో ప్రారంభం కావడం, త్రివిధ దళాల భారీ పరేడ్, రక్షణ రంగంలో శక్తివంతమైన ఆయుధాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు,అభివృద్ధి ప్రదర్శనలు, స్వాతంత్ర్య సమరం క్షేత్రంలో అమరులైన మహానుభావులకు ఘన నివాళులు, అర్హులకు ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానం లాంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

'మేక్ ఇన్ ఇండియా' చొరవలో భాగంగా అవసరమైన మౌళిక వనరుల కల్పన, లాజిస్టిక్ నెట్‌వర్క్ స్థాపన, పాలసీలను రూపొందించి అమలు చేయడం, యువభారతాన్ని నైపుణ్య భారతంగా మార్చడం ద్వారా నిరుద్యోగ భూతాన్ని తరిమేయడం, బహుముఖ అభివృద్ధికి ఆర్థిక వనరులు సమకూర్చడం, అంకుర సంస్థలు/ఇన్నొవేషన్/సృజనలకు పెద్ద పీట వేయడం, పెట్టుబడులకు అవకాశాలు కల్పించడం, ఆధునిక శాస్త్రసాంకేతిక శిక్షణలు, సాంకేతికతలను సామాన్యుడి దరికి చేర్చడం, ఆర్థిక అవరోధాలను అధిగమించడం, యువశక్తిని సక్రమ మార్గంలో పెట్టి దేశాభివృద్ధి వైపు మరల్చడం లాంటి చర్యలు 'వికసిత్ భారత్' స్వప్నాలను సాకారం చేయనున్నాయి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# రాత మార్చేందుకు పాత రూటులోకి.. కోహ్లీ ఊహించని ట్విస్ట్

టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గత కొన్నాళ్లుగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. వరుస వైఫల్యాలతో అన్ని వైపుల నుంచి విమర్శలు మూటగట్టుకుంటున్నాడు.భారత టెస్ట్ టీమ్ పెర్ఫార్మెన్స్ రోజురోజుకీ పడిపోతోంది. విదేశాలతో పాటు స్వదేశంలోనూ ఈ మధ్య కాలంలో టీమిండియాకు ఊహించని ఓటములు ఎదురయ్యాయి. న్యూజిలాండ్ చేతుల్లో వైట్‌వాష్, ఆస్ట్రేలియా టూర్‌లో దారుణ ఓటములు జట్టు పరువు తీశాయి. అయితే దీనికి మేజర్ రీజన్ బ్యాటింగ్ ఫెయిల్యూర్ అనే చెప్పాలి. కెప్టెన్ రోహిత్ శర్మ, టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వైఫల్యం జట్టుకు తీవ్ర నష్టం కలిగించింది. దీంతో ఫామ్ అందుకునేందుకు ఇద్దరూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. హిట్‌మ్యాన్ రంజీలను ఆశ్రయించగా.. విరాట్ పాతబాట పట్టాడు.ఫుల్ ఫోకస్!టీమ్ రాత మార్చేందుకు, అలాగే తన రాత మార్చుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు కోహ్లీ. అందుకోసం పాత కోచ్ సాయం తీసుకుంటున్నాడు. అతడి పర్యవేక్షణలో ముంబైలోని ఓ గ్రౌండ్‌లో నెట్స్‌లో చెమటోడ్చుతున్నాడు. బ్యాటింగ్ టెక్నిక్



మెరుగుపర్చుకోవడం, ఫుట్‌వర్క్ లోపాలు సరిదిద్దుకోవడం, బంతిపై ఫోకస్ పెంచడం, తిరిగి కాన్ఫిడెన్స్ అందుకోవడం మీద పని చేస్తున్నాడు. కోహ్లీ బ్యాటింగ్ లోపాలు దగ్గరుండి సరిదిద్దుతున్న ఆ వ్యక్తి మరెవరో కాదు.. భారత మాజీ ఆటగాడు, టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్. ఆయనతో కలసి నెట్ సెషన్స్‌లో తీవ్రంగా బ్యాటింగ్ సాధన చేస్తూ కనిపించాడు కింగ్. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.రాత మారేనా?సంజయ్ బంగర్ బంతులు వేయడం కోహ్లీ డిఫెన్స్ చేయడాన్ని వీడియోలో చూడొచ్చు. నెక్స్ట్ ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ ఉండటంతో తప్పక ఫామ్ అందుకోవాల్సిన పరిస్థితి. అందుకే బంగర్‌ను ప్రత్యేకంగా పిలిపించుకొని మరీ తన తప్పులను సరిదిద్దుకునే పనిలో పడ్డాడు కోహ్లీ. ఇంగ్లండ్ సీమర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ భీకర పేస్‌తో బౌన్సర్లు వేస్తారు కాబట్టి ప్రాక్టీస్‌లో ఆ తరహా బంతులతో బ్యాటింగ్ సాధన చేశాడు కోహ్లీ. ఇది చూసిన నెటిజన్స్.. పాత కోచ్ విరాట్ రాత మారుస్తాడని, ఇక కింగ్‌కు తిరుగులేదని అంటున్నారు. అయితే ఓల్డ్ కోచ్‌తో ప్రాక్టీస్ చేస్తూ కోహ్లీ ఇచ్చిన ట్విస్ట్ అదిరిపోయిందని అంటున్నారు. కాగా, 2014 నుంచి 2019 వరకు టీమిండియాకు బ్యాటింగ్ కోచ్‌గా పనిచేశాడు బంగర్. అలాగే 2021 నుంచి 2023 వరకు ఆర్సీబీకి కోచ్‌గా సేవలు అందించాడు.

# క్రికెట్ చరిత్రలో సంచలనం.. 73 ఏళ్ల ఆల్‌టైమ్ రికార్డు బ్రేక్

ఎంతటి గ్రేట్ రికార్డ్ అయినా ఏదో ఒక రోజు బ్రేక్ అవ్వాల్సిందే. కొందరు ఆటగాళ్లు అసమాన ప్రతిభతో చెక్కు చెదరకుండా ఉన్న ఎన్నో పాత రికార్డులకు పాతర వేశారు. రికార్డులు ఉన్నవి బద్దలు కొట్టడానికేనని నిరూపించారు. ఇప్పుడో ఆటగాడు అలాంటి ఓ అరుదైన రికార్డును బ్రేక్ చేసి వారెవ్వా అనిపించాడు. 73 ఏళ్లుగా అన్‌బ్రేకబుల్‌గా ఉన్న రికార్డును బద్దలుకొట్టి అందరితో శభాష్ అనిపించుకుంటున్నాడు. మరి.. ఏంటా అరుదైన రికార్డు? దాన్ని బ్రేక్ చేసిన ఆటగాడు ఎవరు? అనేది ఇప్పుడు చూద్దాం..వాటే ఫీట్!పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ చరిత్ర సృష్టించాడు. ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఈ స్పిన్నర్ హ్యాట్రిక్ వికెట్లతో అదరగొట్టాడు. హ్యాట్రిక్ తీసిన తొలి పాకిస్థాన్ బౌలర్‌గా అతడు రికార్డుల్లోకి ఎక్కాడు. 1952లో మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడినప్పటి నుంచి ఇప్పటిదాకా ఆ టీమ్ తరపున ఒక్క స్పిన్నర్ కూడా సుదీర్ఘ ఫార్మాట్‌లో హ్యాట్రిక్ వికెట్లు తీయలేదు. 73 ఏళ్ల పాక్ టెస్ట్ చరిత్రలో

ఈ ఘనత సాధించిన ఏకైక స్పిన్ బౌలర్‌గా అతడు ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేశాడు. విండీస్‌తో మ్యాచ్‌లో వరుసగా 3 బంతుల్లో జస్టిన్ గ్రీవ్స్, టెవిన్ ఇమ్లాచ్, కెవిన్ సింక్లెయిర్ వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు నోమన్ అలీ.విండీస్ వదల్లేదు!ముల్తాన్ టెస్ట్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 41.1 ఓవర్లలో 163 పరుగులకు కుప్పకూలింది. హ్యాట్రిక్ హీరో నోమన్ అలీ (6/41)తో పాటు సాజిద్ ఖాన్ (2/64) పర్యాటక జట్టు నడ్డి విరిచారు. కాశిఫ్ అలీ, అబ్రార్ అహ్మద్ చెరో వికెట్‌తో వారిద్దరికీ మంచి సహకారం అందించారు. ఆ తర్వాత బ్యాటింగ్ స్టార్ట్ చేసిన ఆతిథ్య జట్టు 154 పరుగులే చేయగలిగింది. స్పిన్నర్ గుడకేష్ మోతీ (3/49)తో పాటు పేసర్లు జోమెల్ వారికన్



(4/43), కీమర్ రోచ్ (2/15) అద్భుతంగా బౌలింగ్ చేసి పాక్‌ను కట్టడి చేశారు. పాక్‌కు 9 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.

# ఐఫోన్ 17 సిరీస్‌లో ఊహించని మార్పులు.. మార్కెట్లోకి వచ్చేది అప్పుడే

ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ఇండియాలో ఎప్పుడెప్పుడు అందుబాటులోకి వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు టెక్ ప్రియులు. ఇటీవలి కాలంలో ఐఫోన్ 17 సిరీస్ గురించి అనేక వార్తలు, ఫీచర్లకు సంబంధించిన లీక్‌లు ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. మరి, టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ పై ప్రకటించిన ఆఫర్లు, ఈ సిరీస్?లో ఉండబోయే ఫీచర్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం..

ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ఇండియాలో ఎప్పుడెప్పుడు అందుబాటులోకి వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు టెక్ ప్రియులు. ఇటీవలి కాలంలో ఐఫోన్ 17 సిరీస్ గురించి అనేక వార్తలు, ఫీచర్లకు సంబంధించిన లీక్‌లు ఇంటర్నెట్‌లో వెలువడ్డాయి. ఆపిల్ తర్వాతి తరం ఐఫోన్ 17 సిరీస్‌లో అతి పెద్ద మార్పులను తీసుకువస్తుందనే పుకార్లు షికారు చేస్తున్నాయి. కొత్త ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ఇండియాలో 2025 సెప్టెంబర్‌లో విడుదలయ్యే ఛాన్స్ ఉందనే ఊహాగానాలు హల్‌చల్ చేస్తున్నాయి. గత సంవత్సరం నాన్-ప్రో మోడళ్లలో మాత్రమే డిజైన్ మార్పులు చేసింది టెక్ దిగ్గజం యాపిల్. అయితే, ఈసారి ఐఫోన్ ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ పేరుతో కొత్త మోడళ్లు విడుదలవుతాయని అంచనా.



గత సంవత్సరం ప్రారంభించిన ఐఫోన్ 16 ప్రో మాక్స్ కంటే ఐఫోన్ 17 ప్రో మాక్స్‌లో భారీ అప్‌గ్రేడ్‌లు ఉండబోతున్నాయనే వార్తలు ఇంటర్నెట్‌లో లీకయ్యాయి. మరి, ఈ సంవత్సరం యాపిల్ ఐఫోన్ లవర్స్‌కు ఎలాంటి ట్రీట్ ఇవ్వబోతోందో చూద్దాం..భారత్‌లో ఐఫోన్ 17 ప్రో మాక్స్ రిలీజ్ అయ్యేది అప్పుడే..ఆపిల్ సాధారణంగా తన కొత్త ఐఫోన్‌లను సెప్టెంబర్‌లో విడుదల చేస్తుంటుంది. గత సంవత్సరం కూడా సెప్టెంబర్ 9న ఐఫోన్ 16 సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ సంవత్సరం యాపిల్ ఐఫోన్ 17 సిరీస్‌ని 17 సహా సెప్టెంబర్ 6-13 మధ్య సెప్టెంబర్ రెండవ లేదా మూడవ వారంలో విడుదల చేయనుంది. సెప్టెంబరు 19 లేదా 20 నుంచి మార్కెట్లో లభ్యమవుతుందని అంచనా.ఐఫోన్ 17 ప్రో మాక్స్ ధర (అంచనా)..గతేడాది యాపిల్ తన బేస్ మోడల్స్ ధరలను పెంచకుండా అందరినీ ఆశ్చర్యపరిచింది. వాస్తవానికి, ఐఫోన్ 15 ప్రో మోడల్స్ కంటే తక్కువ ధరలో ఐఫోన్ 16 ప్రో మోడల్స్ ప్రారంభించబడ్డాయి. ఐఫోన్ 15 ప్రో కోసం రూ. 1,34,900 కాగా ఐఫోన్ 16 ప్రో ప్రారంభ ధర రూ. 1,19,900. అదేవిధంగా ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ (రూ.1,59,900) కంటే ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ (రూ. 1,44,900) ధర రూ. 15,000 తక్కువ. అయితే, ఈ సంవత్సరం డిజైన్?లో మార్పుల కారణంగా ఐఫోన్ 17 ప్రొ మ్యాక్స్ ధరలో స్వల్ప పెరుగుదల ఉండవచ్చు. రూ. 1,45,000 ప్రీమియం ధర ఉంటుందని అంచనా.ఐఫోన్ 17 ప్రో మాక్స్ డిజైన్..ఐఫోన్ 17 ప్రో మాక్స్ సరికొత్త డిజైన్‌తో వస్తుందని భావిస్తున్నారు. యాపిల్ టైటానియం, స్టెయిన్‌లెస్ స్టీల్‌కు బదులుగా ఐఫోన్ చివరిగా ఉపయోగించిన అల్యూమినియంకు తిరిగి మారవచ్చు. ఈ మార్పు ఫోన్ చూస్తున్నప్పుడు మరింత తేలికగా అనిపిస్తుంది. వెనుక వైపు మన్నిక కోసం అల్యూమినియం, అడుగున వైర్‌లెస్ ఛార్జింగ్‌కు అనుగుణంగా గ్లాస్ ఉండవచ్చు.ఐఫోన్ 17 ప్రో మాక్స్ స్పెసిఫికేషన్స్..వేగవంతమైన పనితీరు, మెరుగైన సామర్థ్యం కోసం యాపిల్ కొత్త ప్రో చిప్‌ను కలిగి ఉండే అవకాశం ఉంది. అధునాతన ఫీచర్లను నిర్వహించడానికి ఇందులో గరిష్ఠంగార్యామ్ కూడా ఉండవచ్చు. అత్యాధునిక కెమెరాలు గణనీయంగా మెరుగుపరచడానికి సెట్ చేయబడ్డాయి. ఐఫోన్17 ప్రొమ్యాక్స్ వైడ్, అల్ట్రా వైడ్. కొత్త టెట్రాప్రిజం టెలిఫోటో లెన్స్ వంటి మూడు కెమెరాలతో రావచ్చు . ఇదివరకు పాత మోడళ్లలో ఒడేది. ఇక ముందు కెమెరా 24అప్‌గ్రేడ్ చేయబడుతుందని భావిస్తున్నారు.

## ఐసీసీ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్.. భారత్ నుంచి నలుగురు స్టార్లు



ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా మెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ ప్రకటించింది. ఇందులో భారత్ నుంచి ఏకంగా నలుగురు స్టార్లకు చోటు దక్కింది. ఈ జట్టులో ఉన్న ఆటగాళ్లు ఎవరనేది ఇప్పుడు చూద్దాం..

ప్రతి ఏడాది అత్యుత్తమ ప్రతిభ కనబరిచే ఆటగాళ్లతో కూడిన జట్లను ప్రకటిస్తూ ఉంటుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. ఫార్మాట్ల వారీగా బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చిన ప్లేయర్లతో ఫైనల్ ఎలెవన్‌ను అనౌన్స్ చేస్తూ ఉంటుంది. ఇప్పటికే వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్, టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్‌ను ప్రకటించింది ఐసీసీ. తాజాగా గతేడాది టీ20ల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన 11 మంది ఆటగాళ్లతో కూడిన టీమ్‌ను అనౌన్స్ చేసింది. దీనికి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను సారథిగా ఎంపిక చేసింది ఐసీసీ. ఈ జట్టులో మరో ముగ్గురు భారత ప్లేయర్లకు చోటు దక్కడం విశేషం. అసలు టీ20 ఫైనల్ 11లో ఎవరెవరు ఉన్నారో ఇప్పుడు చూద్దాం..భారత్ హవా!ఐసీసీ ప్రకటించిన మెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024లో రోహిత్ శర్మతో పాటు పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, యంగ్ లెఫ్టార్మ్ సీమర్ అర్ష్‌దీప్ సింగ్ చోటు దక్కించుకున్నారు. ఈ లిస్ట్‌లో ఆస్ట్రేలియా నుంచి స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు స్థానం దక్కింది. ఇంగ్లండ్ నుంచి విధ్వంసక బ్యాటర్ ఫిల్ సాల్ట్, పాకిస్థాన్ నుంచి బాబర్ ఆజమ్, వెస్టిండీస్ నుంచి నికోలస్ పూరన్ చోటు దక్కించుకున్నారు. సికిందర్ రజా (జింబాబ్వే), రషీద్ ఖాన్ (ఆఫ్ఘానిస్థాన్), వనిందు హసరంగ (శ్రీలంక) కూడా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉన్నారు.ఐసీసీ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024:రోహిత్ శర్మ (సారథి: భారత్), ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా), ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), బాబర్ ఆజమ్ (పాకిస్థాన్), నికోలస్ పూరన్ (వికెట్ కీపర్: వెస్టిండీస్), సికిందర్ రజా (జింబాబ్వే), హార్దిక్ పాండ్యా (భారత్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘానిస్థాన్), వనిందు హసరంగ (శ్రీలంక), జస్‌ప్రీత్ బుమ్రా (భారత్), అర్ష్‌దీప్ సింగ్ (భారత్).

## రంజీ ట్రోఫీ.. రోహిత్ టీమ్ ఘోర ఓటమి




ఇంటర్నేషనల్ క్రికెట్‌లో వరుస వైఫల్యాలు చూస్తున్నాడు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌ల్లో అటు బ్యాటర్‌గా, ఇటు సారథిగా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. ఆ వైఫల్యాల నుంచి బయటపడేందుకు రంజీలను ఆశ్రయించాడు హిట్‌మ్యాన్. అయితే అక్కడా అతడికి చేదు అనుభవం ఎదురైంది. ముంబై తరఫున బరిలోకి దిగిన రోహిత్.. బ్యాటర్‌గా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఫెయిల్ అయ్యాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లు మెరుపులు మెరిపించాడు. అయితే అతడి టీమ్ దారుణంగా ఓటమిపాలైంది.

అసాధ్యం సుసాధ్యమైన వేళ..జమ్మూ కశ్మీర్ చేతుల్లో 5 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది ముంబై. రోహిత్ శర్మతో పాటు యశస్వి జైస్వాల్, అజింక్యా రహానే, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబె, శార్దూల్ ఠాకూర్, కోటియన్ లాంటి స్టార్లతో నిండిన జట్టును కశ్మీర్ లాంటి చిన్న జట్టు ఓడించడం మామూలు విషయం కాదు. చారిత్రాత్మక విజయంతో కశ్మీర్ ఆటగాళ్లు సెలబ్రేషన్స్‌లో మునిగిపోయారు. ఒకర్నొకరు హగ్ చేసుకొని సంబురాలు చేసుకున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో ముంబై విసిరిన 205 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది కశ్మీర్. శుభమ్ ఖజూరియా (45), వివ్రాంత్ శర్మ (38)తో పాటు ఆఖర్లో అబీబ్ ముస్తాక్ (32) కీలక ఇన్నింగ్స్‌లతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు.

## ఒక్కో ఫోన్‌లో ఒక్కో రేటు.. ఓలా, ఉబర్ ఛార్జీలపై కంపెనీల రియాక్షన్ ఇదే..



**ఢిల్లీ:** భారతదేశంలో తమ ప్రైసింగ్ పాలసీ విధానంపై వస్తున్న ఆరోపణలను యాప్ ఆధారిత క్యాబ్ సర్వీసులు అందిస్తున్న ఉబర్, ఓలా ఖండించాయి. ఆండ్రాయిడ్, యాపిల్ ఫోన్లను బట్టి సేవలకు భిన్నమైన ధరలు అమలు చేస్తున్నామనే ఆరోపణల్లో నిజం లేదని తేల్చి చెప్పాయి. ఆయా సంస్థల ప్రైసింగ్ పాలసీపై ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు అందాయి. ఆ రెండు సంస్థలు ఫోన్ రకం, ధరలను బట్టి ఛార్జీలు వసూలు చేస్తున్నాయంటూ పలువురు వినియోగదారులు కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశారు. ఒకే ప్రాంతం నుంచి ఆండ్రాయిడ్, ఐఫోన్లతో రైడ్స్ బుక్ చేస్తే ఒకే యాప్‌లో రెండు వేర్వేరు ధరలు చూపిస్తున్నాయని ఆరోపించారు. ఐఫోన్‌లో ఛార్జీలు ఎక్కువగానూ, ఆండ్రాయిడ్‌లో తక్కువగానూ చూపిస్తున్నట్లు ఉన్న స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.యాపిల్ ఫోన్లు వాడే వారికి ఎక్కువ కొనుగోలు శక్తి ఉంటుందని ఆయా కంపెనీలు భావిస్తున్నాయని సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఓలా, ఉబర్ వివరణ ఇవ్వాలని సీసీపీఏ గురువారం నోటీసులు జారీ చేసింది. కాగా, తాము కస్టమర్లందరికీ ఒకే విధమైన ధరల విధానాన్ని కలిగి ఉన్నామని ఓలా ప్రతినిధి తెలిపారు. ఫోన్లను బట్టి ధరలు విధించడం లేదని వివరించారు. ఇదే విషయాన్ని సీసీపీఏకి వివరించామని పేర్కొన్నారు. ఈ విషయంలో వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఓలా ప్రతినిధి చెప్పుకొచ్చారు. అయితే ఈ ఆరోపణలపై గూగుల్, యాపిల్ ఇంకా స్పందించలేదు.

## మహిళలకు బిగ్ షాక్.. జీవితకాల గరిష్ఠానికి బంగారం ధర..




అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కొన్ని రోజులుగా పెరుగుతున్నాయి. అమెరికా నూతన అధ్యక్షుడిగా డోనాల్ట్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆయన పాటిస్తున్న వాణిజ్య పరమైన విధానాలతో గోల్డ్‌కి డిమాండ్ పెరుగుతోందని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. పెట్టుబడి పెట్టాలని భావించే వారు పసిడి వైపు మ్నొగ్గు చూపడంతో భారీగా డిమాండ్ పెరిగిందని అంటున్నారు. కాగా, నిన్న(శుక్రవారం) ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం 10 గ్రాముల ధర రూ.200 పెరిగి 83,100కు చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఇది జీవిత కాల గరిష్ఠ రేటని తెలిపింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నటుడు నితిన్

అమరావతి : టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా,
టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.



# 'గాంధీ తాత చెట్టు' సినిమాపై రామ్ చరణ్, ఉపాసన ప్రశంసలు



టాలీవుడ్ అగ్ర దర్శకుడు సుకుమార్ కూతురు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు ఈ సినిమా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఇప్పటికే ఈ సినిమా చూసిన సూపర్ స్టార్ మహేశ్ బాబుతో పాటు పలువురు సినీ ప్రముఖులు చిత్రంపై ప్రశంసలు కురిపించారు. అయితే తాజాగా రామ్ చరణ్ దంపతులు కూడా ఈ సినిమా చూసి సుకృతి వేణి బండ్రెడ్డి ప్రశంసలు కురిపించడంతో పాటు తాజాగా గాంధీ తాత చెట్టు టీమ్‌ని కలుసుకుని వారికి అభినందనలు తెలిపారు. ఇక రామ్ చరణ్ ఉపాసన కలిసిన వారిలో చిత్ర సమర్పకురాలు శ్రీమతి తబితా సుకుమార్‌తో పాటు, దర్శకురాలు పద్మ మల్లాది తదితరులు ఉన్నారు.మరోవైపు ఈ సినిమా విడుదలకు ముందే అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో నటనకు గాను దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, దాదా సాహెబ్ ఫాల్కే, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి బండ్రెడ్డి అవార్డు అందుకుంది.

# హైదరాబాద్ కమిషనర్ చేతుల మీదుగా 'కానిస్టేబుల్' టైటిల్ సాంగ్ రిలీజ్




కొత్త బంగారు లోకం, హ్యాపిడేస్, కుర్రాడు సినిమాలతో టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేశాడు నటుడు వరుణ్ సందేశ్. అయితే ఈ సినిమాలు ఇచ్చిన బ్రేక్‌తో స్టార్ నటుడుగా మారుతాడు అనుకున్న సమయంలో వరుస ఫ్లాప్‌లు అతడిని కిందకి దించేశాయి. ప్రస్తుతం ఆడపదడపా సినిమాలు చేస్తూ వస్తున్నాడు. గతేడాది నింద సినిమాతో వచ్చి మంచి మార్కులు సంపాదించాడు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కానిస్టేబుల్. ఈ సినిమాకు ఆర్యన్ సుభాన్ %ాఖ% దర్శకత్వం వహిస్తుండగా.. జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది.అయితే తాజాగా ఈ సినిమా నుంచి కానిస్టేబుల్ ప్రమోషనల్ సాంగ్‌ను హైదరాబాద్ కమిషనర్ సీవి ఆనంద్ చేతుల మీదుగా చేయించింది.

# కలర్‌ఫుల్‌గా మై సౌత్ దివా క్యాలెండర్ ఆవిష్కరణ.. సందడి చేసిన హీరోయిన్స్..!

ప్రముఖ ఫొటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటోకర్ రూపొందించిన ప్రతిష్టాత్మక 'మై సౌత్ దివా క్యాలెండర్-2025' క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కలర్‌ఫుల్‌గా జరిగింది. హీరోయిన్స్ శ్రియా శరన్, కేథరిన్ థెరిస్సా, కాజల్ అగర్వాల్, మాళవికా శర్మ, తాన్య హెూప్, ఐశ్వర్య కృష్ణ, కుషిత కొల్లాపు, వినాలీ భట్నాగర్, రియా సచ్ దేవ్, కనిక మాన్, పాలక్ అగర్వాల్ ఈ క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఫౌండర్ మనోజ్ కుమార్ కటొకర్, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డితోపాటు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్, దర్శకులు కరుణ కుమార్, సుజనా రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడారు. క్యాలెండర్‌ను సపోర్ట్ చేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. 12 మంది హీరోయిన్స్‌తో కూడిన క్యాలెండర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నానన్నారు. తమ క్యాలెండర్ ద్వారా ఇప్పటికే పలువురిని మోడల్స్‌గా పరిచయం చేశానన్నారు. ఇందులో



హీరోయిన్స్‌గా గుర్తింపు పొందారన్నారు. ఈ ఏడాది మరో ఐదుగురిని పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్దతు తెలిపిన భారతి సిమెంట్స్, కియారా జ్యువెలరీ, ఈరా క్లినిక్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు పేర్కొన్నారు. డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ 'పలాస' మూవీ టైమ్‌లో మనోజ్ ఇచ్చిన సపోర్ట్ మరువలేనన్నారు. ఇప్పటికీ సినిమాల్లో హీరోయిన్స్ కోసం ఆయన రెఫరెన్స్ తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా 'పలాస' చిత్రాన్ని మార్చి 6న రీ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'సౌత్ దివా క్యాలెండర్ చాలా బ్యూటిఫుల్‌గా ఉందన్నారు. 'హైడ్ అండ్ సీక్' మూవీ హీరోయిన్ రియా సచ్‌దేవ్ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకుల ప్రేమ, సపోర్ట్ మర్చిపోలేనిది అని పేర్కొంది. మాల్వీ మల్హోత్రా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా
ఉందని, ఈ క్యాలెండర్ ద్వారా చాలా మంది న్యూ టాలెంట్ ఇండస్ట్రీకి వస్తుందని పేర్కొన్నారు. హీరోయిన్స్ ఐశ్వర్య కృష్ణ, పాలక్ అగర్వాల్, కనిక మాన్,
అనుశ్రీ, రిచా జోషి, జెస్సీ మాట్లాడుతూ మాట్లాడుతూ మై దివా క్యాలెండర్ తొమ్మిదో ఎడిషన్‌లో భాగం కావడం చాలా హ్యాపీగా ఉందని చెప్పారు.

# డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాత గా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియే ట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. యీాథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు



తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.

# నాగ చైతన్య 'తండేల్' ట్రైలర్ వచ్చేది అప్పుడే.!




టాలీవుడ్ నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తాజాగా తండేల్ ట్రైలర్ అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్.ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 28న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా విషయానికి వస్తే.. బతుకుదెరువు కోసం గుజరాత్‌లోని వీరవల్‌కు వెళ్లిన నాగ చైతన్య సముద్రవేట చేస్తూ పాకిస్థాన్ కోస్టుగార్డులకు చిక్కుతాడు. అయితే పాకిస్థాన్ జైలు నుంచి అతడు ఎలా బయటపడ్డాడు అనే స్టోరీతో ఈ సినిమా రానుంది. ఇక ఇందులోనే కొంచెం ప్రేమ కథ, దేశభక్తి అంశాలు జోడించి కమర్షియల్ గా తెరకెక్కిస్తున్నారు మేకర్స్.

# బెనిఫిట్ షోలు రద్దు.. మరోసారి క్లారిటీ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు



తెలంగాణలో సినిమా బెనిఫిట్ షోల(సంబంధించి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది తెలంగాణ హైకోర్టు. భవిష్యత్‌లో బెనిఫిట్ షోలకు అనుమతి లేదంటూ వెల్లడించింది. సినిమా టికెట్ ధరల పెంపు స్పెషల్ షోలసంబంధించిన పిటిషన్‌కి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరుగగా.. ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనాలు వినిపిస్తూ.. సంక్రాంతి సమయంలో సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం రద్దు చేసినట్లు న్యాయస్థానానికి వివరించారు.ఇక ప్రభుత్వం తరపు వాదానలు విన్న ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బెనిఫిట్ షోలకి అనుమతి లేదంటూ తెలిపింది. సినిమాటోగ్రఫీ యాక్ట్ ప్రకారం.. అర్థరాత్రి 1.30 గంటల నుంచి ఉదయం 8.40 వరకు గల మధ్య సమయంలో ఎలాంటి ప్రత్యేక షోలకు అనుమతి లేదని.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసు.. నటుడి బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించిన పోలీసులు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ పై దాడి కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఇప్పటికే నటుడి వాంగ్మూలం తీసుకున్న పోలీసులు.. తాజాగా సైఫ్ బ్లడ్ శాంపిల్స్ సేకరించారు. ఘటన సమయంలో ఆయన ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, నేరం జరిగిన రోజు నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహబాద్ ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 16వ తేదీ జరిగిన ఘటనలో నిందితుడి దుస్తులపై రక్తపు మరకలు



ఉన్నాయని, అవి సైఫ్‌వేనా కాదా అని తెలుసుకునేందుకు పోలీసులు శాంపిల్స్‌ను కలెక్ట్ చేశారు. సైఫ్ దుస్తులు, రక్త నమూనాలతోపాటు నిందితుడి దుస్తులను ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపించారు.ఇక దాడి కేసును పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. సైఫ్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన భార్య కరీనా కపూర్ పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కరీనా కపూర్ చెప్పిన వివరాలకు, ఘటన తీరుకు పొంతన కుదరలేదని తెలుస్తున్నది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861